# ప్రైవేటు నర్సింగులపై డిఎంఅండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ



## పలు ఆసుపత్రి నిర్వాహకులకు కఠిన ఆదేశాలు జారీ

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శనివారం బూర్గంపాడు, భద్రాచలం పట్టణాలలోని ప్రైవేట్ నర్సింగ్ హోంలను తనిఖీ చేశారు.

4లో

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 22, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 21, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు

ఆమె దగ్గర క్లియర్..
లెక్కల్లో మాత్రం నాట్ క్లియర్.!

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త : ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుంటే పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్న విద్యార్థులు, వారికి ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా చూసుకుంటున్న తల్లిదండ్రులు ఖమ్మం లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల గోల్ మాల్ వ్యవహారంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు మొత్తం కట్టినా.. ఇంకా మీరు ఫీజులు డ్యూ ఉన్నారంటూ కళాశాల యాజమాన్యం చెబుతుండడంతో విద్యార్థులు ఇప్పుడు తమకు హాల్ ... అని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

2 లో

**వార్త ఎఫెక్ట్.!**

# భుజాలు తడుముకున్న గుమ్మడికాయ దొంగలు.!

**ప్రైవేట్ కళాశాలల్లో సంచలనం రేకెత్తించిన "వార్త " కథనం.**

**దిగొచ్చిన యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు అందించిన వైనం..**

**ఆమెతో లెక్కలు సరిచూసుకున్నారా.?**

**రాజీతో విషయానికి శుభం కార్డు పడినట్లేనా..?**

2 లో

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త. ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు కట్టిన ఫీజుల గోల్ మాల్ వ్యవహారంలో శనివారం "ఆమె దగ్గర క్లియర్.. లెక్కల్లో మాత్రం నాట్ క్లియర్ " శీర్షికన వార్త కథనం ప్రచురించింది. దీంతో జిల్లాలోని ప్రైవేట్ ఇంటర్ కళాశాలలు, యాజమాన్యాల్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. గుమ్మడికాయల దొంగలు ఎవరంటే.? కొందరు భుజాలు తడుముకున్నారు. ఎవరికి వారే తమ కళాశాలలో ఏం జరుగుతుందో.? అంతర్గత విచారణ చేసుకున్నారు.



ఖమ్మం , ప్రభాత వార్త: ఫీజుల దోపిడీ మరింత పెరిగిపోతుంది. హాల్ టికెట్లను ఆయుధంగా మలుచుకుని అందిన కాడికి దోచుకొని జేబులు నింపుకుంటున్నాయి కొన్ని ప్రైవేటు జూనియ ర్ కళాశాల నిర్వాహకులు. హాల్ టికెట్లు కావాలంటే డబ్బులు చెల్లించాల్సిం దేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సమీ పిస్తున్న వేళ ఖమ్మం జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలల వ్యవహారం తీవ్ర వివాదాస్ప దంగా మారింది. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఫీజుల పేరుతో యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడి విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తోంది. ఇది కేవలం పరిపాలనా సమస్య మాత్రమే కాకుండా విద్య హక్కుపై నేరుగా దాడిగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దందా

**ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇచ్చేది.. డౌన్లోడ్ చేసుకున్నవి పనిచేయవంటూ బెదిరింపులు**

**25 నుంచి ఇంటర్ పరీక్షలు.. ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు**

**వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని నిర్భయంగా పరీక్ష రాయండి**

**హాల్ టికెట్లపై సంతకాలు అవసరం లేదు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు భరోసా**

2లో

# నాన్న బాటలో ...!

- క్రీడలపై పిఓ ఫోకస్
- భారీగా నిధులు వెచ్చింపు
- క్రీడా పరికరాలు కొనుగోలు
- గిరి బిడ్డలు క్రీడల్లో రాణింపు
- సత్ఫలితాలిస్తున్న పీవో రాహుల్ చర్యలు

4 లో





భద్రాచలం ప్రభాతవార్త: నాన్న వ్యాయామ ఉపాధ్యాయులు. అందుకేనేమో కాబోలు తనకు కూడా నాన్న పోకడలే వచ్చాయి. క్రీడలు అంటే మహా ఇష్టం. గిరి బిడ్డలను ఛాంపియన్లలను చేయాలన్నది ఆయన కల.అందుకే మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు.క్రీడా ప్రగతికి కంకణ బద్ధులై కర్తవ్య సాధనకకై కదం తొక్కుతున్నారు. తాను ఆటలాడుతూ...బడి పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. గిరిజన సమగ్ర అభివృద్ధిలో నూతన ప్రయోగాలతో ఇప్పటికే తన మార్కు చూపించిన భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ క్రీడాభివృద్ధికి సైతం పూనుకోవటంతో గిరిజన విద్యాసంస్థల్లో క్రీడా వికాసం పరిఢవిల్లుతోంది.

# ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఫీజుల దందా

**ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇచ్చేది**

**డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు పనిచేయవంటూ బెదిరింపులు**

**25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు**

**ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు**

**వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని నిర్భయంగా పరీక్ష రాయండి**

**హాల్ టికెట్లపై ఎవరు సంతకాలు అవసరం లేదు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు భరోసా**

**ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాత వార్త:** ఫీజుల దోపిడీ మరింత పెరిగిపోతుంది. హాల్ టికెట్లను ఆయుధంగా మలుచుకుని అందిన కాడికి దోచుకొని జేబులు నింపుకుంటున్నాయి కొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాల నిర్వాహకులు. హాల్ టికెట్లు కావాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న వేళ ఖమ్మం జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఫీజుల పేరుతో యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడి విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తోంది. ఇది కేవలం పరిపాలనా సమస్య మాత్రమే కాకుండా విద్య హక్కుపై నేరుగా దాడిగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనేక మంది విద్యార్థులు ఇంకా కొంత ఫీజు బాకీ ఉందని చెప్పి హాల్‌టికెట్లు ఇవ్వబోమంటూ యాజమాన్యాలు బెదిరింపులకు దిగుతున్నాయి. "ఫీజు పూర్తిగా చెల్లించకపోతే పరీక్ష రాయనివ్వం", "హాల్‌టికెట్ ఇవ్వకుండా చూస్తాం" అంటూ విద్యార్థులనే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. పరీక్షలకు కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

### విద్యార్థుల భవితపై దెబ్బ:

ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపు. ఈ దశలో హాల్‌టికెట్లను అడ్డుపెట్టుకుని ఒత్తిడి తెచ్చే చర్యలు విద్యార్థుల మనోస్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. కొందరు విద్యార్థులు రాత్రిళ్లు నిద్రలేకుండా ఆలోచనల్లో మునిగిపోతుండగా, మరికొందరు పరీక్షలపై దృష్టి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఇది వారి ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

### నిబంధనలకు విరుద్ధమా?

నిబంధనల ప్రకారం, విద్యార్థి పరీక్ష ఫీజు ప్రభుత్వానికి చెల్లించి ఉంటే హాల్‌టికెట్ ఇవ్వకుండా నిలిపివేయడానికి కళాశాల యాజమాన్యాలకు హక్కు లేదని విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. కళాశాల ఫీజులు, ఇతర బాకీలు కళాశాల, విద్యార్థి మధ్య అంశమేగానీ, పరీక్ష రాసే హక్కును హరించే సాధనం కాదని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, ఈ నిబంధనలను పక్కనపెట్టి యాజమాన్యాలు స్వేచ్ఛాచారంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

### తల్లిదండ్రులకు మానసిక ఆందోళన:

తల్లిదండ్రుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కొందరు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఫీజు ఆలస్యమవుతుండగా, ఈ లోపు కళాశాలల నుంచి వస్తున్న బెదిరింపులు వారిని మానసికంగా కుంగదీస్తున్నాయి. "పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందేమో" అన్న భయం వారిని అప్పులు చేయించుకునే స్థితికి నెట్టేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వ నియంత్రణ లోపాన్ని మరోసారి బహిర్గతం చేస్తోంది. ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతాయని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షల వేళ హాల్‌టికెట్లను ఆయుధంగా మార్చుకుని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే చర్యలు విద్యా వ్యవస్థకే మచ్చ తెస్తున్నాయి. విద్య అనేది వ్యాపారం కాదు, భవిష్యత్తును నిర్మించే సాధనం అన్న సత్యాన్ని యాజమాన్యాలు గుర్తించాల్సిన సమయం ఇది. లేకపోతే, ఈ నిర్లక్ష్యం ఒక తరం విద్యార్థుల జీవితాలపై దీర్ఘకాల ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదు.

### వెబ్ సైట్ లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని నిర్భయంగా పరీక్ష రాయండి : జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు



విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటం మంచిది కాదని అటువంటి ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు "ప్రభాతవార్త ప్రతినిధి" కి వివరణ ఇచ్చారు. ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులు వారి తల్లిదండ్రులు వెంటనే ఇంటర్నెట్ సౌకర్యంతో వెబ్ సైట్ లో తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని నిర్భయంగా పరీక్ష రాయవచ్చని, హాల్ టికెట్ పై ప్రిన్సిపల్ ఇతరుల సంతకాలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫీజులకు హాల్ టికెట్ కు ఎటువంటి సంబంధం లేదని, డౌన్లోడ్ చేసుకున్న జిరాక్స్ కాపీ అదే హాల్ టికెట్ గా పరిగణించడం జరుగుతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ సదుపాయం కల్పించిందని తెలిపారు. పరీక్ష రాసే కేంద్రాన్ని ఒకరోజు ముందుగానే చూసి మరుసటి రోజు గంట ముందే పరీక్ష సెంటర్ కు చేరుకునే విధంగా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా పరీక్షలు విజయవంతంగా రాయాలని ఆయన ఆకాంక్షించారు.

## సృష్టి అంతట భగవంతుడు
# కొలువై ఉంటాడు

**శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి**

**వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన**

**మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్**

**రేగొండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** భగవంతుడు ఇక్కడ అక్కడ అని కాకుండా సృష్టి అంతటా కొలువై ఉన్నాడని, మనిషిలోనా కూడా పరమాత్ముడు ఉంటాడని శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. మూడు రోజులుగా మండలంలోని శ్రీ కొడవటాచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం తెల్లవారుజామున శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రాచరణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంబాభిషేకం, మహా పూర్ణహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శ్రీ త్రిదండి రామునుజ చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ కాదు అని, మానవులు అన్ని రకాల సేవలు చేయాలని అప్పుడే భగవంతుడు కృప కలుగుతుందని తెలిపారు. మొక్కులు చెల్లించుకున్న శాసనసభాపతి గడ్డం ప్రసాద్ మండ లంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమానికి శనివారం తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. ఆలయ అర్చకులు స్పీకర్ ప్రసాదును పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేం దుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధులు మంజూ రుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతికలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దేవాల యాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాక సామాజిక ఐక్యతకు ప్రతికలని అన్నారు. శనివారం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాల యం పున ప్రతిష్ట జరగడం శుభసూచకమని తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, దేవాలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, పొన్నం రవి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



వార్త ఎఫెక్ట్.!

## భుజాలు తడుముకున్న
# గుమ్మడికాయ దొంగలు.!

**ప్రైవేట్ కళాశాలల్లో సంచలనం రేకెత్తించిన "వార్త " కథనం.**

**దిగొచ్చిన యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు అందించిన వైనం.. ఆమెతో లెక్కలు సరిచూసుకున్నారా.?**

**రాజీతో విషయానికి శుభం కార్డు పడినట్లేనా..?**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.** ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల తల్లి దండ్రులు కట్టిన ఫీజుల గోల్ మాల్ వ్యవహారంలో శనివారం "ఆమె దగ్గర క్లియర్.. లెక్కల్లో మాత్రం నాట్ క్లియర్ " శీర్షికన వార్త కథనం ప్రచురించింది. దీంతో జిల్లాలోని ప్రైవేట్ ఇంటర్ కళాశాలలు, యాజమాన్యాల్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. గుమ్మడికాయల దొంగలు ఎవరంటే.? కొందరు భుజాలు తడుముకున్నారు. ఎవరికి వారే తమ కళాశాలలో ఏం జరుగుతుందో.? అంతర్గత విచారణ చేసుకున్నారు. సరిగ్గా పరీక్షలు దగ్గర పడుతున్నప్పుడే ఫీజులు మొత్తం చెల్లించిన ఇంకా బాకీలు ఉన్నారంటూ, విద్యార్థుల తల్లిదండ్రులను రసీదులు తీసుకు రావాలన్న కళాశాల యాజమాన్యం. శనివారం కిమ్మనకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చి పంపించారు. కళాశాల ఆవరణలో ఎవరు లేకుండా వచ్చిన వారిని వచ్చినట్టు లోపలికి తీసుకెళ్లి మర్యాదతో మాట్లాడి తమ పిల్లల హాల్ టికెట్లు అందించారని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు.

### ఆమె దగ్గర లెక్కలు తేలినట్లేనా.?

ఓ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు కట్టించుకుని, యాజమాన్యం లెక్కల్లో చూపని సదరు ఉద్యోగినితో గుట్టు చప్పుడు కాకుండా లెక్కలు సరి చూసుకునే పనిలో కళాశాల చెందిన యాజమాన్యం, కొందరు సిబ్బంది శనివారం తల మునకలైనట్లు తెలుస్తోంది. విషం బయటకు పొక్కడంతో ఇరువురు రాజీ కుదుర్చుకుని విషయానికి శుభం కార్డు వేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు ఏకచత్రాధిపత్యం సాగించిన కళాశాలకు జరిగిన ఘటన మాయని మచ్చగా మిగులుతోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అదేవిధంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అడ్మినిస్ట్రేషన్ ను పకడ్బందీగా అమలు చేయాలని అంతర్మదనం పడుతున్నట్లు తెలుస్తోంది.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి...

**పోలీసుల అదుపులో14 మంది....**

**రూ 65 వేలు నగదు,11 కార్లు ,6 మోటార్ సైకిళ్ళు, స్వాధీనం...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి 65 వేల నగదు, 11 కార్లు స్వాధీనం చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం గంగారం గ్రామ ప్రకాష్ నగర్ కాలనీ శివారులో శనివారం ఉదయం జరిగింది. కల్లూరు ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆదేశాలు మేరకు సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ కుమార్ సిబ్బందితో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై ఆకస్మికంగా దాడి చేసి 14 మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 65 వేల రూపాయల నగదు 11 కారులు, ఆరు మోటార్ సైకిల్స్ , రెండు కత్తులు, రెండు కోడి పుంజులు, స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి శనివారం పత్రికలకు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారికి భవిష్యత్తులో కోడిపందాలు నిర్వహించిన, పేకాట లాంటి చట్ట వ్యతిరేక జూదాలకు పాల్పడిన అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి సీఐ శ్రీహరి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. అదే విధంగా నిందితులను బైండవర్ నిమిత్తం సత్తుపల్లి తహసీల్దారు కుందూరు లక్ష్మి ముందు హాజరుపర్చినట్లు వారు పేర్కొన్నారు. అదుపులో తీసుకున్న నిందితులు వివరాలు: గోపతి శ్రీనివాస్ రెడ్డి దమ్మ పేట, దూదిగం కోటేష్ చింతంపల్లి, మోరంపూడి రంజిత్,వేమి రెడ్డిపల్లి (ఆంధ్ర) మొండితోక రాజు అన్నవరం (ఆంధ్ర) నెర్సు కిరణ్ కుమార్ అన్నవరం (ఆంధ్ర) మోరంపూడి చందు ఏమిరెడ్డిపల్లి ( ఆంధ్ర) ఆరేపల్లి రామ్ మందలపల్లి, దేవుళ్ళ చిరంజీవి గంగారం, దుగ్గిరాల వెంకటేశ్వరావు వావిలాల (ఆంధ్ర) మూడు పవన్ కళ్యాణ్ గోపాలపురం ( ఆంధ్ర) దొడ్డ సురేందర్ రామన్నపాలెం, పాశం సాయి మందలపల్లి తదితరులను పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాలకు చెందిన వారు ఉన్నారు.



# ఫారెస్ట్ అధికారులకు పట్టుబడ్డ వేటగాళ్లు

## అడవి కోడికి విముక్తి

## కటకటాల పాలైన వేటగాళ్లు



**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం లో జంతువుల వేటగాళ్లకు అడవిలో. అడవి కోడి తో అడ్డంగా ఫారెస్ట్ అధికారులకు దొరికిపోయిన ఘటన శనివారం మండల కేంద్రంలోని చోటు చేసుకున్నది ఎఫ్ ఆర్ వో ఎల్లయ్య తెలిపిన వివరాలు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జంతువుల సర్వే నిర్వహిస్తున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు యుద్ధ ప్రాతిపదికంగా అడవిలోనే ఎప్పటికప్పుడు సిబ్బందితో జంతువుల కాలి ముద్రల ఆధారంగా సర్వే లో భాగంగా ఫారెస్ట్ సిబ్బందికి శనివారం బెండలపాడు బీట్లోనే సర్వే చేస్తున్న క్రమంలో వేటగాళ్ల ముఠా అడ్డంగా దొరికిపోయారు వారిని అదుపులోనికి తీసుకొని పరిశీలించగా అడవి కోడి (గ్రే జంకిల్ ఫోల్)తోపాటు అడవి జంతువులు వేటాడే అందుకు వాడే సామాగ్రిని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య మాట్లాడుతూ వేటగాళ్లలోనే చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామానికి చెందిన కనితి గోపాల్ రావు తో పాటు పాల్వంచ కు చెందిన మరో ముగ్గురు ముఠాగా ఏర్పడి అడవి



జంతువుల వేటకు అడవిలోకి వెళ్లిన ఆ ముఠా కదిలికలను మా సిబ్బంది గుర్తించి శాఖ చక్యంగా వారి తో పాటు వారు పట్టుకున్న అడవి కోడిని పట్టుకున్నారు అని తెలిపారు నలుగురి పై కేసు నమోదు చేసి జైలుకు పంపించి శనివారం సాయంత్రం అడవిలో ఆ. అడవి కోడిని వదిలి వచ్చినట్లు ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య తెలిపారు ఈ సందర్భంగా ఎల్లయ్య తమ సిబ్బ ందిని అభినందించినారు

## యువకుడి ఆత్మహత్య

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**



మండలంలోని మొండికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి సున్నం జయంత్(22)అనే యువకుడు గ్రామ శివారులో ఉన్న వరి పొలాల్లో చింత చెట్టు కు చీర తో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక సంవత్సరం కింద అతని తండ్రి చనిపోవడంతో,తల్లి అనారోగ్యం తో వెళ్ళి పోవటంతో,బ్రతుకు భారంతో జీవితం పై విరక్తి తో ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. ఆత్మహత్య విషయం తెలుసుకున్న అశ్వాపురం సీఐ జి అశోక్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని మృతుని బాబాయి సున్నం సతీశ్ ఇచ్చిన పిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

**గార్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు అధ్యక్షతన ఘనంగా మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ శిశువు తల్లి పాలు త్రాగుతూ తల్లి ముఖం నుండి అలవడిన శబ్ధాలను అనుసరిస్తూ ఎలాంటి కష్టం లేకుండా నేర్చుకునే భాషను మాతృభాష అంటారని తెలిపారు. పరభాష ద్వారా విద్యాబోధన సోపానాలు లేని సౌదం లాంటిదని నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగుర్ అన్నట్లు గుర్తు చేశారు. మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు నాగూర్, డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు, డాక్టర్ చార్లీ, రాజేష్, సుందరయ్య, రామకోటేశ్వర రావు, స్వరూప రాణి, మేఘన, అనూష, లావణ్య, అద్యాపకేతరులు సి హెచ్ పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**చిన్నగూడూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నగూడూరు సర్పంచ్ బత్తెం రమేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీ డ్రైనేజిలో చెత్తచెదారం పెరుకపోవడంతో సర్పంచ్ బత్తెం రమేష్ పంచాయతీ సిబ్బందికి కాలువలో చెత్తను తొలగించి బ్లీచింగ్ వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఇంట్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకొని వృధాగా పోయే నీరు అందులోకి పంపించాలని రోడ్లపైకి వదలడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జినక శేఖర్, గణేష్, ఎస్సీసెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ అదామ్, పంచాయతీ సిబ్బంది కిరణ్, గణేష్, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యాల కు నేడు సీఎం రేవంత్ రెడ్డి రాక

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 21,ప్రభాత వార్త :**

మహబూబాబాద్ జిల్లా లోని రెడ్యాల గ్రామానికి చెందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా, మృతుని కుటుంబ సభ్యులను, కుమారులు టీ పీ సీ సీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీ వీ గ్రూప్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పరామర్శించనున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, జిల్లా డి సీ సీ అధ్యక్షులు భూక్య ఉమా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయలన్నారు.

## నిమ్మాని.అశ్విత, ప్రదీప్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,నాగరాజు

**కాజిపేట్ ఫిబ్రవరి21(ప్రభాత వార్త)**

వడ్డేపల్లి లోని పి.జి.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నిశ్చితార్థ వేడుకలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, విజయ కుమారి, కుమార్తె అశ్విత,ప్రదీప్, నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని,మూడుముళ్ల బంధంతో ఒక్కటవబోతున్న జంటను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు ఈ సందర్భంగా కొత్త జీవితాన్నిప్రారంభించబోతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షి ంచారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి:ఫిబ్రవరి21(ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రజా గ్రంథాలయంలో యునెస్కో ప్రకటించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా బాలికల విద్యాలయం భీమదేవరపల్లి కేజీబీవి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే దాతల విరాళాలుగా అందిన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా శాంతా బయోటిక్స్ ఎండీ వరప్రసాద్ రెడ్డితో పాటు ఇతర దాతలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ మాతృభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలపై కూడా పట్టు సాధించగలమని, అందుకే ప్రతి విద్యార్థి తన మాతృభాష అయిన తెలుగులో ప్రావీణ్యం సంపాదించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మోహన్, సి ఆర్ పి శ్రీకాంత్, శివాజీ తదితరులు ఉన్నారు.




## మనస్థాపంతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని అశోకనగర్ కాలనీకి చెందిన ఇమ్మడి ఇమ్మానుయేల్(29) అనే వ్యక్తి మనస్థాపం చెంది ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ఇమ్మానియేల్‌కు ఐదేళ్ల క్రితం వివాహం కాగా భార్యభర్తల మధ్య కుటుంబ సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో భార్య ఇంటికి రావడం లేదని మనస్థాపంతో ఇమ్మానియేల్ ఇంట్లో ఉరివేసుకోగా శనివారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అలాగే మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి

### పోలీసుల అదుపులో14 మంది

### రూ 65 వేలు నగదు,11 కార్లు ,6 మోటార్ సైకిళ్ళు, స్వాధీనం

**సత్తుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసి 14 మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి 65 వేల నగదు, 11 కార్లు స్వాధీనం చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం గంగారం గ్రామ ప్రకాష్ నగర్ కాలనీ శివారులో శనివారం ఉదయం జరిగింది. కల్లూరు ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆదేశాలు మేరకు సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ కుమార్ సిబ్బందితో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై ఆకస్మికంగా దాడి చేసి 14 మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 65 వేల రూపాయల నగదు 11 కారులు, ఆరు మోటార్ సైకిల్స్ , రెండు కత్తులు, రెండు కోడి పుంజులు, స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి శనివారం పత్రికలకు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారికి భవిష్యత్తులో కోడిపందాలు నిర్వహించిన, పేకాట లాంటి చట్ట వ్యతిరేక జూదాలకు పాల్పడిన అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి సీఐ శ్రీహరి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా నిందితులను బైండవర్ నిమిత్తం సత్తుపల్లి తహసీల్దారు కుందూరు లక్షి ్మ ముందు హాజరుపర్చినట్లు వారు పేర్కొన్నారు. అదుపులో తీసుకున్న నిందితులు వివరాలు:గోపతి శ్రీనివాస్ రెడ్డి దమ్మ పేట, దూదిగం కోటేష్ చింతంపల్లి, మోరంపూడి రంజిత్,వేమి రెడ్డిపల్లి (ఆంధ్ర) మొండితోక రాజు అన్నవరం (ఆంధ్ర) నెర్సు కిరణ్ కుమార్ అన్నవరం (ఆంధ్ర) మోరంపూడి చందు ఏమిరెడ్డిపల్లి ( ఆంధ్ర) ఆరేపల్లి రామ్ మందలపల్లి, దేవుళ్ళ చిరంజీవి గంగారం, దుగ్గిరాల వెంకటేశ్వరావు వావిలాల (ఆంధ్ర) మూడు పవన్ కళ్యాణ్ గోపాలపురం ( ఆంధ్ర) దొడ్డ సురేందర్ రామన్నపాలెం, పాశం సాయి మందలపల్లి తదితరులను పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాలకు చెందిన వారు ఉన్నారు.




## పాస్‌పోర్ట్ పోయినది

బానోత్ వెంకటేష్, తండ్రి పేరు కృష్ణ, నివాసం: ఇల్లందు. నా పాస్‌పోర్ట్ నంబర్ శ్రీ6200249.ది. 10.02.2026న అద్దె ఇంటి నుండి సొంత ఇంటికి సామాన్లు తరలిస్తుండగా నా పాస్‌పోర్ట్ తప్పిపోయింది. ఎవరైనా దొరికిన దయచేసి ఈ ఫోన్ నంబర్ 8886014320 కు సమాచారం ఇవ్వగలరు.

# ప్రైవేటు నర్సింగులపై డిఎంఅండ్ హెచ్వో ఆకస్మిక తనిఖీ

**- పలువురు ఆసుపత్రి నిర్వాహకులకు కఠిన ఆదేశాలు జారీ**







**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ . తుకారం రాథోడ్ శనివారం బూర్గంపాడు, భద్రాచలం పట్టణాలలోని ప్రైవేట్ నర్సింగ్ హోంలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల నిర్వహణాధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో అర్హత కలిగిన పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ అధికారులు మరియు నమోదు కలిగిన వైద్యులను తప్పనిసరిగా నియమించాలని సూచించారు. ఏవైనా లోపాలు గుర్తించిన పక్షంలో క్లినికల్ ఇష్టబ్లిషమెంట్స్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేద రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. ప్రతి ఆసుపత్రి ముందు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా చికిత్సల ధరల పట్టిక, విధుల్లో ఉన్న వైద్యుల పేర్ల పట్టిక, అందించే సేవల వివరాల పట్టికలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఉప జిల్లా వైద్య అధికారి డా. శ్రీధర్, భద్రాచలం (గిరిజన) ఉప జిల్లా వైద్య అధికారి డా. సైదులు, నర్సాపురం వైద్య అధికారులు, మోహన్ డి పి యం ఓ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్న బాటలో ...!



**- క్రీడలపై పిఓ ఫోకస్**

**- భారీగా నిధులు వెచ్చింపు**

**- క్రీడా పరికరాలు కొనుగోలు**

**- గిరి బిడ్డలు క్రీడల్లో రాణింపు**

**- సత్ఫలితాలిస్తున్న పీవో రాహుల్ చర్యలు**



**భద్రాచలం ప్రభాతవార్త:** నాన్న వ్యాయామ ఉపాధ్యాయులు. అందుకేనేమో కాబోలు తనకు కూడా నాన్న పోకడలే వచ్చాయి. క్రీడలు అంటే మహా ఇష్టం. గిరి బిడ్డలను ఛాంపియన్లలను చేయాలన్నది ఆయన కల. అందుకే మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు. క్రీడా ప్రగతికి కంకణ బద్ధులై కర్తవ్య సాధనకకై కదం తొక్కుతున్నారు. తాను ఆటలాడుతూ...బడి పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. గిరిజన సమగ్ర అభివృద్ధిలో నూతన ప్రయోగాలతో ఇప్పటికే తన మార్కు చూపించిన భద్రాచలం ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ క్రీడాభివృద్ధికి సైతం పూనుకోవటంతో గిరిజన విద్యాసంస్థల్లో క్రీడా వికాసం పరిఢవిల్లుతోంది.



**- క్రీడా ప్రగతికి పిఓ ఫోకస్...**

భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ ఐఏఎస్ తండ్రి వ్యాయామ ఉపాధ్యాయులు. దీంతో చిన్నప్పటినుంచి రాహుల్ పై క్రీడా ప్రభావం పడింది. తనకు కూడా క్రీడలు అంటే మహా ఇష్టం కావడంతో ఇప్పటికీ తాను ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రతీరోజు ఆటలాడటం మాత్రం మానరు. స్వతహాగా క్రీడాకారుడు కావడంతో గిరిజన విద్యా సంస్థల్లో కూడా క్రీడా ప్రగతికి పిఓ రాహుల్ పూనుకున్నారు. ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 20242026 విద్యా సంవత్సరాలలో గిరిజన విద్యార్థుల క్రీడాభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు. ట్రైబల్ వెల్ఫేర్ క్రీడా పాఠశాలలు కచనపల్లి, కిన్నెరసానిలకు 2024వ సంవత్సరంలో రూ. 22,00,538 విలువైన క్రీడా పరికరాలు కొనుగోలు చేసి వారికి అందించారు. ఆశ్రమ పాఠశాలలకు రూ. 11,65,001, భద్రాచలం వికాసం పాఠశాలకు రూ. 6,4,050 నిధులను వెచ్చించి విలువైన క్రీడా పరికరాలు అందించారు. పిఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వివిధ పాఠశాలలకు రూ. 34,29,589 క్రీడా పరికరాలు కొనుగోలు చేసి గిరి బిడ్డలకు అందుబాటులో ఉంచడం గమనార్హం. ఈ క్రీడా పరికరాలు గిరిజన బాలబాలికలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి.

**- గిరి బిడ్డలు చాంపియన్లుగా...**

గిరిజన విద్యాలయాల్లో అందుబాటులో క్రీడా పరికరాలు ఉండటం, పిఓ నిత్యం క్రీడలపై దృష్టి సారించిన నేపథ్యంలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో విశేషంగా రాణిస్తూ ఉండటం గమనార్హం. 2024 నవంబర్ 5,6,7 తేదీలలో ఉట్నూర్ నిర్వహించిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలు మరియు 2026 జనవరి 7,8,9 తేదీలలో ఏటూరు నాగారంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో భద్రాచలం ఐటిడిఏ రెండుసార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించటం విశేషం. ఈ సంవత్సరం హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, టెన్నికాయిట్, హాకీ వంటి క్రీడలకు కూడ అవసరమైన పరికరాలు ఏ. హెచ్. ఎస్ పాల్వంచ, పార్కల గండి, ఉప్పుసాక, బొజ్జయిగూడెం, రేగళ్ల తండా, భద్రాచలం, ఆర్లగూడెం, కే. రేగుపల్లి, కమలాపురం, ఏ. జి. హెచ్. ఎస్ ఉప్పుసాక, కేజీబీహెచ్. ఎస్ పెద్ద మెడిసి లేరు, ఏ. జి. హెచ్. ఎస్ అంకంపాలెం, గౌరారం, కేఎన్ పురం, గొల్లగూడెం పాఠశాలలకు క్రీడా పరికరాలు అందించడం ద్వారా విద్యార్థిని, విద్యార్థులు గుజరాత్లో జరిగిన జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో విగ్నేష్ రేగల్ల తండ మరియు హాకి విభాగములో సుగుణ గౌరారం న్యూఢిల్లీలో పాల్గొని మెడల్స్ సాధిస్తూ ప్రతిభను చాటారు. గతంలో లేని ఈ క్రీడలను సైతం ఏజెన్సీలో పిఓ ప్రోత్సహించడానికి ముందుకు రావడం గమనార్హం.



# నేడు భద్రాచలంలో గోదావరి నదీ హారతి

**భద్రాచలం, ప్రభాతవార్త:**

భద్రాచలంలో నేడు పవిత్ర గోదావరి నదీ తీరంలో నదీ హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రంలో నదిహారతి కార్యక్రమము సాయంత్రం 5:30 నిమిషాల నుండి 6:30 గంటల వరకు జరుగుతుందని, ఈ ఆదివారం జరిగే నది హారతి పంచమి పాల్గొన మాసంలో ప్రవేశిస్తున్నందున ఎంతో విశేషమైనదని అధిక సంఖ్యలో నదిహారతి కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అనుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని ఆయన కోరారు.




# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

**- నిత్యన్నదాన పథకంకు రూ.లక్ష విరాళం**

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం స్వర్ణ తులసార్చన నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు ఆర్జిత సేవలో పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం నిత్యన్నదాన పథకంకు ఖమ్మంకు చెందిన శీలం లలిత కుటుంబ సభ్యులు రూ. లక్ష విరాళంను అందజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:**



భద్రాచలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్, తెలుగు విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే జాన్ మిల్టన్ మాట్లాడుతూ భాష ప్రవాహం లాంటిదని, ఎవరికివారు తమ తమ మాతృభాషలను పరిరక్షించుకోవాలి అన్నారు. భాష మాత్రమే మానవుని ఇతర జీవుల నుంచి వేరు చేస్తుందని తెలిపారు. పూర్వ ప్రధానాచార్యులు సిద్ధులు మాష్టారు, భద్రయ్యలు మాట్లాడుతూ చైనా దేశం నేడు ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదగడానికి ప్రధాన కారణం చైనీస్ భాష పట్ల వారికి ఉన్న నిబద్ధతని తెలియజేశారు. నేటి సమాజంలో మాతృభాషతోపాటు అన్య భాషలో నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. గిరిజన భాషలను గిరిజనులు మాట్లాడి వారి భాషలను ఆ భాషలోని యాసను సంరక్షించుకోవాలని చెప్పారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. కళాశాల సి పి డి సి సెక్రెటరీ రోటరీ క్లబ్ అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలుగు విభాగాధిపతి డాక్టర్ కపిల భారతి, తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎన్ .సుబ్బరాజు అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాసరావు చరిత్ర విభాగాధిపతి కిరణ్ కుమార్ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

◆కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

◆పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ విధించాలి

◆జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

పదో తరగతి పరీక్షల లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వచ్చేనెల మార్చి 14 తేది నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్ష సెంటర్లలో పూర్తి వసతి ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఎస్ఎస్ సి విధులు నిర్వహించే సూపరింటెండెంట్ లకు డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం రోజున ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు(20) కేటాయించబడిన సియస్(68) లు మరియు డీఓ(68) లు, కస్టోడియన్లు (8), వాహన ఇంచార్జిలు (20) హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చరవాణి ల అనుమతి ఇవ్వకూడదని, ప్రతిఒక్కరు ఐడి కార్డు వేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో మోలిక సదుపా యాలు కల్పించాలని, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, కూర్చోవడానికి సరిపడా బెంచీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు అప్రమత్తంగా పని చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బం దులు తలెత్తకుండా రవాణా సౌకర్యం, వైద్య సదుపాయాలు అందు బాటులో ఉం చాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పరీక్షల విభాగం డైరెక్టర్ నరేందర్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఉన్న నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రస్తుత సంవత్సరానికి టైం టేబుల్ విషయం ఖచ్చితంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని , పరీక్ష కేంద్రాల నిర్వహణలో గాని , ప్రశ్న పత్రాల నిర్వహణలో గాని వాటి సరఫరా నిర్వహణలో గాని ఎలాంటి నియమాలు పాటించాలో తెలిపారు. హాల్ టికెట్ నెంబర్ విషయంలోగాని , ఓఎంఆర్ షీట్ విషయాలు గానీ నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పరీక్షల అనంతరం ఓఎంఆర్ షీట్లు గాని , మిగిలిన ప్రశ్న పత్రాలను గాని ఏ విధంగా బట్వాడా చేయాలి అనే విషయాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సంతకాలు ఎవరెవరు ఎక్కడెక్కడ చేయాలి అనే విషయాల మీద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్సర్ స్క్రిప్ట్స్ మీడియంవైస్, సబ్జెక్టు వైస్ , సెంటర్ వైస్ రెడీ చేసుకుని బ్రౌన్ పేపర్ తో ప్యాక్ చేసి అన్ని వివరాలు సరి చూసుకున్నాకే బట్వాడా చేయాలని తెలిపారు. సోషల్ మీడియా విషయంలో అత్యంత జాగ్రత్త ఉండాలని సూచించినారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షి ంచాలని తెలిపినారు. అదేవిధంగా ఎస్ హెచ్ వి ఆర్ లో లో జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ (5 స్టార్ రేటింగ్) సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా కోఆర్డినేటర్స్ లు, మండల విద్యాధికారులు, సియస్ లు, డీఓలు, కస్టోడియన్లు, వాహన ఇంచార్జిలు జిల్లా కోఆర్డినేటర్స్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాత వార్త:



జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్స్, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్స్ చొక్కా రావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి భూ సేకరణ ఎంతవరకు పూర్తయిందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పనుల పురోగతి స్పీడ్ అప్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని వాటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి ప్రాజెక్టుల పనులు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ విషయంలో జాప్యం ఎక్కడా జరగకుండా త్వరగా చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అదనపు పనులు కెనాల్స్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని ఆ దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతు ప్రకాష్, డిఈ ప్రశాంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుకరీచూలు పరిశీలించిన అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో ఇసుక రీచులను మైనింగ్, భూగర్భ జల,రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేశారు. కథలాపూర్ మండలంలోని సిరికొండ, తక్కలపల్లి; మెట్టుపల్లి మండలంలోని ఆత్మకూర్; కోరుట్ల మండలంలోని పైడిమడుగు; మల్లాపూర్ మండలంలోని సతారం, వి.వి.రావుపేట; రాయికల్ మండలంలోని ఇటిక్యాల, జగన్నాధపూర్ సాండ్ రీచులను అధికారులు పరిశీలించారు.ఈ తనిఖీల్లో భూగర్భ జల శాఖ అధికారులు వాల్టా చట్టం నిబంధనలను పరిశీలించి,సదరు రీచుల నుండి ఇసుక త్రవ్వకాలు జరపడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు.దీనికి బదులుగా,స్థానిక అవసరాల కోసం జగిత్యాల పట్టణంలోనిసాండ్ బజార్ నుండి ఇసుకను కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం రాయితీ ధరకు ఇసుకను అందిస్తోంది.మెట్రిక్ టన్నుకు రూ. 900లుగా నిర్ణయించారు.ఒక ట్రాక్టర్ 4 మెట్రిక్ టన్నులు ధర 3600 తో పాటుగా సర్వీస్ చార్జీలు 346 కలుపుకుని మొత్తం3,946ధరకు లభించనుంది.ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి8 ట్రాక్టర్ల (32 మెట్రిక్ టన్నులు) ఇసుకను కేటాయించనున్నారు.లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకోవడానికి,ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ.లబ్దిదారుని ఆధార్ కార్డు.గ్రామ పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన ఇసుక కూపన్.ఇందిరమ్మ ఇళ్ల కాకుండా సాధారణ భవన నిర్మాణాల కోసం మెట్రిక్ టన్ను ఇసుక ధరను1,300లుగా నిర్ణయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అధికారికంగా సాండ్ బజార్ నుండే ఇసుకను పొందాలని కోరారు.

## పత్తి రైతులకు ఊరట

### కొనుగోలు గడువు మరో వారం పొడిగింపు

**ఎమ్మెల్యే విజయరమణరావు కృషితో పెరిగిన గడువు**

**ఈనెల 27 వరకు విక్రయించుకోవచ్చు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పత్తి రైతుల సమస్యలపై పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేసిన కృషి ఫలించింది. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 20తో ముగియాల్సిన పత్తి కొనుగోలు ప్రక్రియను, ప్రభుత్వం మరో వారం రోజుల పాటు అంటే ఫిబ్రవరి 27 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ఇంకా రైతుల వద్ద పత్తి నిల్వలు ఉన్నాయని, గడువు ముగిస్తే రైతులు నష్టపోతారని గుర్తించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.. గురువారం రోజున స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి తక్షణమే స్పందించి, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకుంది. తమ కష్టాలను గుర్తించి గడువు పెంచేలా కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావుకు, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

గంభీరావుపేట,ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో హెలీ ప్యాడ్ ఏర్పాట్లు ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తా

### -రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:

క్రీడాకారుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో మార్చ్ 8 నుండి రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీలు నిర్వహిస్తుండగా, వాటికి సంబంధించి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇట్టి టోర్నమెంట్ లో సుమారు 700 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని టోర్నీ నిర్వాహకుడు కస్తూరి ప్రవీణ్ మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మాజీ జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌పై జిల్లాస్థాయి శిక్షణ

**- పాల్గొన్న జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:





జిల్లాలో మీసేవ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడమే లక్ష్యంగా ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని నయాబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే పోర్టల్‌కు అప్‌డేట్ చేయవచ్చని వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అధికారులు దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయడం, జియోట్యాగ్‌తో కూడిన లైవ్ ఫోటోలను అప్‌లోడ్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులకు అవకాశం లేకుండా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భౌతిక ఫైళ్ల కదలిక అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే పరిశీలన పూర్తయ్యే విధంగా వ్యవస్థ ఉండటంతో, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల దరఖాస్తులు త్వరితగతిన ఆమోదం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు . యాప్ ద్వారా సేకరించిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై డేటా తక్షణమే అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని సుమారు 160 మంది జీపీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 40 మంది నయాబ్ తహసీల్దార్లు మరియు 15 మంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. యాప్ డౌన్‌లోడ్ విధానం, లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై ప్రదర్శనతో కూడిన సమగ్ర అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్లు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**- సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17 నుండి 21 వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు. సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు మరియు బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీలో భద్రాద్రి జిల్లాకు సముచిత స్థానం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఏఐఎస్ఎఫ్ రాష్ట్రకమిటీలో భద్రాద్రి జిల్లాకు సముచిత స్థానం దక్కింది. రాష్ట్ర సమితి సభ్యులుగా జిల్లాకు చెందిన వరక అజిత్, ఎస్ కే షాహీద్, గండాల సుజన్, ఇనంపల్లి సాయి, మాణిక్యాల వినయ్, గగులోతు వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర నాల్గవ మహాసభలు నిజాంబాద్ జిల్లా వేదికగా జరిగాయి. ఈ మహాసభల వేదికగా ఈ ఎన్నిక చోటు చేసుకుంది. నూతనంగా విద్యారంగంలో వస్తున్న మార్పులపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రకమిటీకి ఎన్నికైన విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల సరైన విధానం లేదని, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోనేలా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నింపడం కోసం కృషి చేస్తామని, మతోన్మాద భావాజాలాన్ని విద్యాసంస్థల్లో అరికట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి జిల్లా అంటేనే కమ్యూనిస్టులకు కంచుకోటని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సూచనలు, సలహాల మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.



# దూలపల్లి అకాడమీ ట్రైనీ బీట్ ఆఫీసర్ల స్టడీ టూర్ - కిన్నెరసాని డీర్ పార్క్ సందర్శన

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:**




దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 38వ బ్యాచ్ ట్రైనీ బీట్ ఆఫీసర్లు బుధవారం కిన్నెరసాని డీర్ పార్క్ ను సందర్శించారు. విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక అనుభవం అందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ స్టడీ టూర్‌లో భాగంగా వారు యానంబైల్ పరిధిలోని అడ్వాన్స్ ఆపరేషన్ ప్రాంతాలు, పాత ప్లాంటేషన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీలకు అడవుల సంరక్షణ, వన్యప్రాణి పరిరక్షణ, ప్లాంటేషన్ నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ముఖ్యంగా డీర్ పార్క్ నిర్వహణ విధానాలు, అక్కడ అనుసరిస్తున్న భద్రతా చర్యలు మరియు ఫీల్డ్ ఆపరేషన్లలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని వైల్డ్ లైఫ్ మేనేజర్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ బాబు, దూలపల్లి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గంగారెడ్డి, సెక్షన్ ఆఫీసర్ బి. కిషన్, బి. నగేష్ ( కిన్నెరసాని బీట్) తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు మొత్తం 42 మంది ట్రైనీ బీట్ ఆఫీసర్లు, డీర్ పార్క్ వాచర్లు కూడా ఈ స్టడీ టూర్‌లో భాగం పంచుకున్నారు. ఈ స్టడీ టూర్ ద్వారా ట్రైనీలకు ఫీల్డ్ స్థాయిలో అనుభవాన్ని పెంపొందించే అవకాశం లభించిందని, భవిష్యత్తులో అడవుల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన మార్గదర్శకాలు అందాయని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి పర్యటనలు సైద్ధాంతిక పాఠాలను ఆచరణలో పరీక్షించుకునే అవకాశంగా మారాయని ట్రైనీలు అభిప్రాయపడ్డారు.

# కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్...

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 5 వ డివిజన్ అభ్యర్థిగా విజయం సాధించిన నూకల సరిత, పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు తో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు మొక్కను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.



# విజయవంతంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం



**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు 1వ బ్యాచ్ కి 1722026 నుండి 2122026 వరకు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఆదర్శవంతమైన పరిపాలనకు అందరూ సహకరించాలని శిక్షణకు వచ్చిన వార్డు సభ్యులకు వివరించారు పల్లెటూళ్ళే దేశానికి పట్టుకొమ్మలని ఈ సందర్భంగా అన్నారు. దీనిలో భాగంగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమములో పాల్గొన్నట్లుగా సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులకు యస్.నరేష్ , పి.సుమన్ ,యస్.రామకృష్ణ రెడ్డి, ఏ.సురేష్ ( టి ఓ టి లు ) శిక్షణ తరగతులను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.రమాదేవి , కార్యాలయ సిబ్బంది పాల్గొనినారు.

# కాలినడకన జమలాపురం దర్శనం చేసుకున్న చైర్ పర్సన్

## - పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు హాజరు

**మధిర ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ పాలకవర్గం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆధ్వర్యంలో శనివారం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామం నుండి పాదయాత్రగా 22 కిలోమీటర్లు స్వామివారి కీర్తనలను నామాలను స్మరిస్తూ ఆలయానికి చేరుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దంపతులు సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ మధిర నియోజకవర్గం మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కట్టుబడి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన నేతృత్వంలో మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



భగవంతుడు మధిర నియోజకవర్గం ప్రజలను ఆశీర్వదిస్తూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మంత్రివర్గాన్ని ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి వేమీరెడ్డి శ్రీనివాసరెడ్డి వైస్ చైర్ పర్సన్ కోన ధనికుమార్, ముఖ్య నాయకులు చావా వేణు సూరంశెట్టి కిషోర్ కోట వెంకటకృష్ణ పాటిబండ్ల సత్యంబాబు మొండితోక సుధాకర్ సూర్యదేవర కోటేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇల్లందులపాడు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసీల ఘుడి కామరాజు ఇల వేల్పుల పండగ

**వాజేడు ప్రభాతవార్త:**

వాజేడు మండలం లోని చెరుకూరు గ్రామంలో ఆదివాసీ ఇలవేల్పు ఘుడి కామరాజు పండుగను 18 19 20 21 తేదీలలో నాలుగు రోజులపాటు ఎంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా ఆధ్యాత్మిక వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ ఆదివాసీల ఇలవేల్పుల పండగలో పాయం అట్టం మండప వంశస్థులు వాజేడు వెంకటాపురం మండలాలలోని ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత ఘనంగా జరుపుకున్నారు ఈ ఇలవేల్పుల పండగ ఒక మహోత్సవంగా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచే విధంగా ఈ జాతర నిర్వహించినట్టు తెలిపారు. సుమారు 50 సంవత్సరాల క్రితం చేకూరు గ్రామంలో గడి కామరాజు పండుగ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో దీపాలంకరణ పూల తోరణాలు మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సాహభరితంగా వేడుకలు జరిగాయి అన్నారు .మొదటి రోజు కార్యక్రమాలు స్వామి వారి ప్రతిష్ట స్థాపన నిర్వహించామన్నారు. గ్రామ పెద్దలు ప్రతినిధులు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. రెండవ మూడవ రోజు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు హారతులు మొక్కల కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. నాలుగో రోజు మహా పూర్ణాహుతి , సమిష్టి హారతి తీర్థ ప్రసాదం వితరణతో ఈ కార్యక్రమం మహోత్సవం ముగిసినట్లు పెద్దలు పేర్కొన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నిర్వహణ కమిటీ సభ్యులుగా పాయం వేణుగోపాల్ ,పాయం ఆంజనేయులు, ఆట్టం శ్రీనివాస్, ఆ శివకృష్ణ ,మడప మధు, పాయం సత్యనారాయణ, పాయంజానికి రావులు కృషి చేశారు . ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా విద్యా స్థాయి ప్యానల్ టీంలో ఏజెన్సీ ఉపాధ్యాయులు..

## - హర్షం వ్యక్తం చేసిన టీఎస్ ఎటిఎఫ్

**వెంకటాపురం ప్రభాతవార్త:**

విద్యా వ్యవస్థను బలోపేతం కోసం ప్రత్యేక ప్యానల్ టీం ను జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. జిల్లా విద్యాశాఖ ప్యానల్ టీం లో ఏజెన్సీ ఉపాధ్యాయులు ఎంపిక కావడంతో టి ఎస్ ఎటిఎఫ్ నాయకులు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం(నూగురు) మండలం ఏంపియుపిఎస్ ఉప్పెడు పాఠశాల నుండి కోరం సంతోష్ కుమార్ , ఎంపిపిఎస్ మరికాల పాఠశాల నుండి బొగ్గుల లక్ష్మయ్య ను ఎంపిక చేసినట్లు జిల్లా ఉల్లాస్ టాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు తెలిపారు.జిల్లా విద్యాశాఖలో ప్యానల్ టీమ్ గా ఎంపిక అయినా ఉపాధ్యాయులను వెంకటాపురం మండల విద్యాశాఖ కార్యాలయంలో అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం టిఎస్ ఏటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కారం రాంబాబు, కుచ్చింటి ఇందిరాదేవి అధ్యక్షతన నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉల్లాస్ టాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై టీఎస్ ఎటిఎఫ్ ఒక ప్రత్యేకమైన విజన్ తో ముందుకు పోతుందన్నారు. జిల్లా చివర మండలమైన వెంకటాపురం మండలం నుండి ప్యానల్ టీం లో ఎంపికైన ఉపాధ్యాయులు కోరం సంతోష్ కుమార్, బొగ్గుల లక్ష్మయ్య ను అభినందించారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, సృజనాత్మకత నైపుణ్యతలను వెలికి తీసే విధంగా ముందుకు సాగాలన్నారు.టిఎస్ ఏటి ఎఫ్ నాయకులు కారం రాంబాబు కుచ్చింటి ఇందిరాదేవి మాట్లాడుతూ జిల్లా స్థాయి ప్యానల్ టీం లో ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్యానల్ టీం ఎన్నికైన ఉపాధ్యాయులు కోరం సంతోష్ కుమార్, బొగ్గుల లక్ష్మయ్య ఇరువురు మాట్లాడుతూ మా సేవలను గుర్తించి సన్మానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విధుల పట్ల తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు లక్ష్మి, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, రామ్మూర్తి ,సరూప రాణి ,విజయలక్ష్మి ,పుష్పలత, సరిత ,రమేష్ ,శాంతకుమారి, శైలజ, మోనిక, శ్రీదేవి, ప్రమీల ,రజిని ,మధుసూదన్ ,సర్వేస్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం

## - పసర సర్పంచ్ సుమల

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

పసర గ్రామంలో శివాలయం ఏర్పాటు కోసం ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సుమలత సక్రనాయక్ తెలిపారు. శనివారం మీడియాతో సుమలత మాట్లాడుతూ పసర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులతో ఆదివారం రోజున ఉదయం 10.30 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన శివాలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందికావున పసర గ్రామంలో గల ఆలయ నిర్మాణ ఆసక్తి గల శివ భక్తులు పాల్గొనికమిటీ నిర్మాణం చేసుకోవాలని అన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## - మద్దాలి నాగమణి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి పిలుపునిచ్చారు.




# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవము

## - అభివృద్ధి పదంలో బోనకల్లు మండలం

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలో గల చిన్న బీరవల్లి



గ్రామపంచాయతీ నందు 2024 25 గాను మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో పేదవాడి ఇంటి కలలు నిజం చేస్తూ చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు మొదటి విడతగా 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 9 ఇందిరమ్మ ఇల్లు పూర్తయినట్లు గ్రామ కాంగ్రెస్ కమిటీ తెలియజేసింది ఇటీవల గుజ్జు రాజ్యలక్ష్మి ్మ భర్త సురేష్ గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటి లబ్ధిదారులు కోటపర్తి సతీష్, సోమ జానకి కిషోర్, కోటపర్తి నవీన్, ముళ్ళపాటి రమేష్, ఇనపనూరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గత్తం బాలరాజు, కార్యదర్శి భూశి శివాజీ , గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మం పార్టీ యోహాన్, సభ్యులు కోటపర్తి సతీష్, లింగాల అంజి, సోమ శాంతయ్య, ముళ్ళపాటి అబ్రహం, దిరిపురపు సత్యనారాయణ, వార్డ్ మెంబర్స్ గత్తం పున్నారావు, బాణాల రామారావు కాంగ్రెస్ కార్యకర్తలు పాగి కుమార్, పేరభత్తిని ఏసోబు, మర్సకట్ల పుల్లయ్య, సోమ కాశం, కోటపర్తి లాజరు, ముళ్ళపాటి ప్రసాద్, గంధం బాబు, కోటపర్తి రాజేష్, ముళ్ళపాటి పవన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డిపోలో ప్రగతి రథచక్ర అవార్డుల ప్రదానోత్సవం

**మధిర ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలోని మధిర డిపోలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు "ప్రగతి రథచక్ర అవార్డులు" ప్రదానోత్సవ కార్యక్రమం మధిర డిపో మేనేజర్ ఆర్.రామయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. డిపో పరిధిలో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి అదేవిధంగా తమ తమ విధులలో ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్లకు ఎక్కువ ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్లను గుర్తించి నగదు అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ..ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ సిఐ దోమలరమేష్ రూరల్ సీఐ డి మధు అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, వారి కృషి సంస్థ అభివృద్ధికి బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. "ప్రగతి రథచక్ర అవార్డు" ఉద్యోగుల్లో ఉత్తేజాన్ని పెంపొందించి, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రత, సమయపాలన మరియు సేవా ప్రమాణాలు మెరుగుపర్చడంలో సిబ్బంది సమిష్టి కృషి కీలకమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరచాలని, అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని డిపోలో మిగతా ఉద్యోగస్తులు కూడా ముమ్మందు అవార్డులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఎఫ్ రవీందర్, ట్రాఫిక్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, ఆఫీస్ సిబ్బంది, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది మరియు డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.



# జిల్లా గ్రంధాలయానికి పుస్తకాల వితరణ

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్ జి.మణి మృదుల కు అందజేశారు ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రైల్వే ప్రయాణికులు నిషేదిత వస్తువులు తీసుకెళ్లవద్దు...

**- రైల్వే స్టేషన్లో అగ్నిమాపక భద్రతా స్పెషల్ డ్రైవ్ అవగాహన**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
రైల్వే ప్రయాణికులు నిషేదిత వస్తువులు తీసుకెళ్లవద్దు, అలా తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దక్షి ణ మధ్య రైల్వేలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న అగ్నిమాపక భద్రతా స్పెషల్ డ్రైవ్ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శనివారం పి.ఎస్.ఆర్ కృష్ణ ఇన్స్పెక్టర్ ఆదేశాల ప్రకారం ఆర్పిఎఫ్/భద్రాచలం రోడ్ రైల్వే పార్శిల్ కార్యలయంలో ఎస్.ఐ.సాయి సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. రైల్వే ప్రయాణికులకు అవగాహన కల్పించి అగ్నిమాపక యంత్రాల వాడకం, రైల్వేలలో ప్రయాణికులు ఏ వస్తువులను తీసుకెళ్లడం నిషేధించబడిందో వివరించారు. అటువంటి చర్యల పర్యవసానాలు, తీసుకోవలసిన శిక్షా, చర్యలను వారికి వివరించారు. స్టేషన్లు, రైళ్లలో అగ్ని ప్రమాదాలను నియంత్రించడం, ఉద్యోగులు, ప్రయాణీకుల అప్రమత్తతను పెంచడం ఈ డ్రైవ్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం లో ఎ.ఎస్.ఐ జి.ఎన్. స్వామి, జేమ్స్ పాల్, కామషల్ సిబ్బంది పాల్గొన్నారు.





# తెలంగాణ పోలీసు క్రీడలలో పోలీస్ క్రీడాకారుల ప్రతిభ...

**- అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6వ బెటాలియన్ పోలీసు క్రీడాకారులు...**

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ లో నిర్వహించబడుతున్న 4వ తెలంగాణ పోలీస్ క్రీడ పోటీలలో భాగంగా టీజీఎస్పి రేంజ్-1 నుండి 6వ బెటాలియన్ చాతకొండకు చెందిన పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు అందుకోవడం జరిగింది. పిసి 894 టి.ప్రణీత్ కరాటే విభాగంలో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం, ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు.పిసి 881 కె.నవీన్ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. ఆర్.ఎస్.ఐ కె.క్రాంతి కుమార్ ఆర్చరీ విభాగంలో రజత పతకం సాధించారు .హెచ్.సి-439 పి.వెంకట వరప్రసాద్, పిసి-734 యం.భరత్ చంద్ర, పిసి 917 యన్.రాకేష్ బాస్కెట్ బాల్ విభాగంలో వీరు రజత పతకాలు సాధించారు మరియు పిసి -795 జీ.కల్యాణ్ హ్యాండ్ బాల్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ క్రీడలలో అత్యంత విశేష ప్రతిభ కనబర్చిన 6వ పటాలం పోలీసు క్రీడాకారులను తెలంగాణ స్పెషల్ పోలీసు ఏడీజీపీ సంజయ్ కుమార్ జైన్ అభినందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా పటాలపు క్రీడాకారులను కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి అభినందిస్తూ , వారి కృషి, పట్టుదల మరియు అంకితభావం ఇతర సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి పటాలము కు మరియు తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగం కు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అంతేకాకుండా ,క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని, విధి నిర్వహణలో క్రీడల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. పటాలపు అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీవాసరావు , హెచ్.అబ్దుల్ రషీద్ , కె.శంకర్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, 6వ పటాలము సిబ్బంది అందరూ మెడల్ గ్రహీతలను అభినందించడం జరిగింది.













# అంబులెన్స్ వాహనాలపై సమగ్ర తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ వాహనాలపై సమగ్ర తనిఖీ, ఆడిట్ నిర్వహించారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సమర్థవంతంగా, వేగవంతంగా అందుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా వాహనాల బయటి, లోపలి పరిస్థితి, టైర్లు (స్టెప్నీ సహా), హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, సైరన్ మరియు పీఏ సిస్టమ్ పనితీరు, జీపీఎస్ వ్యవస్థ పని స్థితి, ఇంధన స్థాయి, లాగ్‌బుక్ నిర్వహణను పరిశీలించారు. అదేవిధంగా ఆర్సీ, ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికేట్ల చెల్లుబాటు స్థితిని ధృవీకరించారు. వైద్య పరికరాలలో ఆక్సిజన్ సిలిండర్ ప్రెషర్ స్థాయి, బీవీఎం (వయోజనులు మరియు పిల్లల కోసం), సక్షన్ యంత్రం, బీపీ యంత్రం, స్టెతస్కోప్, గ్లూకోమీటర్, పల్స్ ఆక్సీమీటర్, స్ట్రెచర్, స్పైన్ బోర్డ్, సర్వైకల్ కాలర్లు, డెలివరీ కిట్ మరియు ఇతర అత్యవసర పరికరాలను తనిఖీ చేశారు.అలాగే ఔషధ కిట్‌లో అడ్రినలిన్, అట్రోపిన్, డెక్స్ట్రోస్, ఐవీ ద్రావణాలు తదితర అత్యవసర మందుల లభ్యత మరియు గడువు తేదీలను పరిశీలించారు. అంబులెన్స్‌ల శుభ్రత, లీనెన్ పరిస్థితి, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, పీపీఈ కిట్లు మరియు హ్యాండ్ శానిటైజర్ల లభ్యతను కూడా ధృవీకరించారు. ప్రజలకు అత్యవసర సేవలు ఎటువంటి లోపాలు లేకుండా అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు.



# ఏరియా వర్క్ షాప్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సు...

**రుద్రంపూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో సింగరేణి ప్రధాన ఆస్పత్రి ఆధ్వర్యంలో హెచ్.ఓ.డి, జె. క్రిష్టఫర్ అధ్యక్షతన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సల్ కంట్రోల్ (ఉఐసిసి) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముందస్తు నిర్ధారణ, సమయకూల చికిత్స ప్రాముఖ్యతను తెలియజేయడం క్యాన్సర్ బాధితులకు మానసిక సామాజిక మద్దతు కల్పించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. క్యాన్సర్ ఒక ప్రపంచ సమస్య ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయా క్యాన్సర్, నోటి క్యాన్సర్, వంటి అనేక రకాల క్యాన్సర్లు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు, జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా చూడాలని, ముఖ్యంగా ఈ రోజులలో ఫాస్ట్ ఫుడ్ పేరిట చాలామంది బయట ఫుడ్డు తినడం వల్ల ప్లాస్టిక్ ద్వారా క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందని అలాగే మద్యపానం ధూమపానం, విపరీతంగా మద్యం తాగడం వల్ల, వ్యాయామం లోపం, కాలుష్యం వంటి కారణాలు క్యాన్సర్ ప్రభావాన్ని పెంచుతున్నాయని ముందస్తు నిర్ధారణ క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువ ఉంటాయని వారి సందర్భంగా తెలియజేశారు, మహిళలు రొమ్ము, గర్భాశ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని అన్నారు, క్యాన్సర్ పై అవగాహన జీవన రక్షణకు మొదటి అడుగు అని సందేశంతో మనం అందరం కలిసి క్యాన్సర్ ని ఎదుర్కొని బాధితులకు మద్దతుగా నిలుద్దాం, సమయానికి నిర్ధారణ సరైన చికిత్స ధైర్యం ఉంటే క్యాన్సర్లు జయించవచ్చు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, అనంతరం వర్క్ షాప్ ఉద్యోగులు క్యాన్సర్ పై అడిగిన సందేహాలను నివృత్తి పరిచారు, ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపరిడెంట్ ఏం.పరుశురాములు వర్క్ షాప్ డివైఎస్ఈ, టి. అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం మధు కృష్ణ, సూపర్వైజర్స్ బి వెంకట్రాం, యు రమేష్ బాబు, డి. భానుచందర్, సుంకర రామచంద్రరావు,ఎస్డి యా ఖుబుద్దీన్, నాయకులు ఐమన్స్, వై ఈశ్వరరావు, శ్రీకాంత్ శర్మ, బత్తుల శ్రీనివాస్, బాబుదిన్, ఎస్ కే రియాజ్, ఖాజా పాషా, కిరణ్ కుమార్, దుర్గ, ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంట్స్ లు, డిఎల్ఆర్ ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా నివారణకు ముందస్తు పరీక్షలే మార్గం

**- ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం**

**- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో**

**తలసేమియా అవగాహన ర్యాలీ**

ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి21(ప్రభాతవార్త):





ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారానే తలసేమియాను నివారించడం సాధ్యమవుతుందని ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం అన్నారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై ఖమ్మంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని పెవిలియన్ మైదానం నుండి ప్రారంభమై ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ప్రతినిధులు, వైద్యులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహానా బేగం మాట్లాడుతూ తలసేమియా అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని, ఇది క్యారియర్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల్లో ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర రక్తహీనత, జాండిస్ వంటి సమస్యలు తలెత్తుతాయని, అస్తమానం రక్తం ఎక్కించడం వల్ల వారి జీవితకాలం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్‌బీ ఎలక్ట్రోఫోరసిస్ (హెచ్‌బి ఎ-2) పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చున్నారు. ముఖ్యంగా గర్భిణిలు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చుని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తలసేమియా బాధితులను జబ్బు పడిన వారుగా కాకుండా్ల క్లినికల్లీ ఛాలెంజ్డ్ వ్యక్తులుగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏఐ, రోబోటిక్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ జీన్ ఎడిటింగ్ ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల వెనుక ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులను ఆయన సైలెంట్ హీరోస్‌గా అభివర్ణించారు. రక్తదానం చేయడం ద్వారా ఈ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్ మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్త మార్పిడి అవసరమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వివాహం చేసుకోబోయే వారు ముందస్తుగా క్యారియర్ పరీక్షలు చేయించుకుంటే, తర్వాతి తరానికి ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులతో కలిసి తలసేమియా రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తలసేమియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, ప్రముఖులు మమత, అనురాధ, సంస్థ ప్రతినిధులు పి.పావని, ఉదయభాస్కర్, రవిచందర్, వంశీ కిరిటి, రక్తదాతలు వంశీ, నవీన్, చిన్నారులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్తోమత లేని శవానికి అన్నం అంత్యక్రియలు

ఖమ్మం, అర్బన్, ఫిబ్రవరి 21(ప్రభాతవార్త) :

అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు ఆర్థిక స్తోమత లేని ఒక శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.ఖమ్మం నగరంలోని టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ లో గొల్లపల్లి నవీన్ వయస్సు 25 సంవత్సరాలుగత మూడు సంవత్సరాలుగా దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంచిగున్నప్పుడు కుటుంబానికి ఆసరాగా ఉన్నాడు తల్లి,తమ్ముడు అంగవైకల్యంతో ఏమి పని చేసుకోలేరు అనారోగ్యం బరిన పడి ఉండగా భార్య వదిలేసి పోయినదని తెలిపారు.ఈ కుటుంబం దుర్భర స్థితిలో ఉండగా కుమారుడు మరణించగా తల్లి తమ్ముడు దుఃఖములో ఉన్నారు మృతదేహాన్ని అంత్యక్రియలు చేసుకోలేక ఆర్థిక స్తోమత లేక ఆరోగ్యం లేక అమృతదేహం నిన్న మధ్యాహ్నం నుండి ఇంటిలోనే ఉండగా ఇట్టి విషయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుడు గుండ్ల రవి, పేర్ల మధు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మృత దేహం వద్దకు వెళ్లి మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ కి తరలించి



అన్నం ఫౌండేషన్ లో కుటుంబ సభ్యుల సమక్షంలో నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల రవి, పేర్ల మధునవీన్ తల్లి లతా తమ్ముడు సాల్మన్ బంధువులు పాల్గొన్నారు.

# ఆశాలకు పెండింగ్ పారితోషికాలు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి**

**- ఫిబ్రవరి 23వ చలో హైదరాబాద్**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం**

ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 21(ప్రభాతవార్త):

ఆశాలకు పెండింగ్ పారితోషికాలు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని .పెండింగ్ పారితోషికాలు , పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య పిలుపునిచ్చారు ఖమ్మం జిల్లా వైద్య అధికారి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి రమ్య మాట్లాడుతూ పి.హెచ్.సి కి 5మందికి ,ఆరు మంది పారితోషికాలు చెల్లించి మిగిలిన వారికి పెండింగ్లో పెట్టడం సరికాదు అని విమర్శించారు ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెగ్యులర్గా పారితోషికాలు చెల్లించడంలో ప్రభుత్వం నిరక్ష ్యంల్ల చేస్తున్నదని విమర్శించారు. లెప్రసీ బిల్లులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో



ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని కోరుతూ జరిగే కోటి ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి రమణ కోశాధికారి డి నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# అధ్వాన్నంగా తయారైన ఖమ్మం షాదీ ఖానా

- మంత్రి తుమ్మల నిధులు కేటాయించి మరమ్మతులు చేయించాలి

- నగరంలో కొత్త షాదీఖానాను నిర్మించాలి

- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్

ఖమ్మం టౌన్. ప్రభాతవార్త 21:



ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న ఉర్దూ షాధిఖానాను పట్టించుకునేవారు లేక అధ్వాన్నంగా తయారైందని దీనివల్ల దానిలో ఫంక్షన్లు చేసుకొనే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం మండిపడ్డారు.పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఉర్దూ షాదీ ఖానాను పార్టీ ప్రతినిధి బృందం శుక్రవారం పరిశీలించింది. అనంతరంసిపిఐ (ఎం) ఖమ్మం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులుమీరా అధ్యక్షత న జరిగిన సభలో విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో సుమారు 50,000 మంది ముస్లింలు ఉంటారని, ఎక్కువగా ఖమ్మం నగరంలో పేద ముస్లింలు ఉంటారని తెలిపారు. ప్రస్తుతం వివాహాలు చేయడానికి కళ్యాణ మండపాలు చాలా ధర చెప్తున్నారని ,అలాంటి తరుణంలో గత తెలుగుదేశ ప్రభుత్వం హయాంలో ముస్లింలకు పెళ్లిళ్ల చేసుకోవడానికి ఒక ఉర్దూ షాదీఖానా ఉండాలని భావించి షాదీ ఖానాను నిర్మించడం జరిగిందని తెలిపారు.సుమారు షాదీ ఖానా నిర్మించి పాతిక సంవత్సరాలు గడుస్తుంది కానీ షాదీ ఖానా కాలక్రమేనా శిథిలావస్థకు చేరుకుంటుందని వెల్లడించారు.కిటికీలు దర్వాజలు అలాగే కింద ఫ్లోరింగ్ పైన స్లాప్ పెచ్చులు వుండటంతో పాటు వంట చేసుకునే దగ్గర ఫ్లోరింగ్ మొత్తం కూడా శిథిలావస్థకు చేరుకునీ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.కావున వెంటనే మంత్రి ఉన్న తుమ్మల నాగేశ్వరావు స్పందించి షాదీ ఖానాకు నిధులు కేటాయించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆయన కోరారు . అదే విధంగా ప్రస్తుతం ఉన్న శాదీఖానా పెరిగిన జనాభా కారణంగా సరిపోవడంలేదని, పాత షాదీ ఖానాకు మరమ్మత్తులు చేయడం తో పాటు కొత్త దానిని నిర్మించాలని కోరారు .లేనిపక్షంలో సిపిఐ ((ఎం )ఆధ్వర్యంలో ముస్లింలందరినీ కలుపుకొని ప్రజా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్ ,దొంగల తిరుపతిరావు, ,సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ , ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు,నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు,యర్రా గోపి, పత్తిపాక నాగ సులోచన,షేక్ ఇమామ్ సాహెబ్, షేక్ బాబు,షేక్ మెహరున్నీసా బేగం, కూరపాటి శ్రీను, సిహెచ్ వీరభద్రం, పోతుగంటి రాజు, భాగం అజిత, పుట్టా రవి, నాగరాజు, షేక్ సత్తార్, పాష , షేక్ ఖాసిం, భాస్కర రాజు,తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావునగర్లోని ప్రభుత్వ ప్రాదమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం, సింగరేణి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు కలిపి మొత్తం 113 మందిని సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులు బెనర్జీ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు పరీక్షి ంచి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ఆవశ్యక్త పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోస్టాఫ్ నర్స్ యూ.



భవాని , ఆసుపత్రి సిబ్బంది నందిని, విఠల్ రావునగర్ గ్రామ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- అన్ని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**

ఆశా వర్కర్ల సమస్య లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అన్ని సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. శివలింగాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ ) ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు ప్రజలకు



అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడుతూ వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, పోలమూరి రాజు, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ గణేశ్ రెడ్డి, పాతూరి వెంకన్న, రామ్ రెడ్డి, జీవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, హరికృష్ణ, జగన్, నిరుడు రాంబాబు జీవరత్నం, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు

**- దుర్బుద్ధితోనే రేగా ఫ్లెక్సీలు తొలిగిస్తున్నారు**

**- మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్ లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**



ఇటీవల కొత్తగా వచ్చిన కొంత మంది ప్రజాప్రతినిధులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, కొంత మంది గ్రామపంచాయతీ కార్యదర్శులను ఉపయోగించి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప రేగా కాంతారావు ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు కుంట లక్ష ్మణ్ లు అన్నారు. శనివారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండలంతో పాటు మణుగూరు మున్సిపాలిటీలో ఎంతో మంది రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు కూడా ఉన్నాయని వారి ఫ్లెక్సీలకు లేనటువంటి ఆంక్షలు ఒక్క బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు మాత్రమే కొత్తగా రూల్స్ పెట్టారా అని అన్నారు. ప్రతి పార్టీ కిప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా హక్కులను వినియోగించుకునే అవకాశాలు ఉన్నాయని అ న్నారు కొత్తగా ఒక్క మణుగూరు లోనే కొత్త విష సంస్కృతిని కొంతమంది కావాలని దుర్బుద్ధితో అధికారాలను వినియోగించి పెత్తనం చలాయిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరుని కూడా ఉద్దేశం పూర్వకంగా ఇబ్బందులకు గురిచేసిన దాఖలాలు లేవన్నారు. ఇంకా రెండున్నర మూడు సంవత్సరాల తర్వాత మరలా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇప్పుడు ఎవరెవరైతే ఇలాంటి కార్యక్రమాలు చేస్తా ఉన్నారు వారికి పగలే చుక్కలు కనపడతాయని అన్నారు. ఏదో కొద్ది రోజులు పదవిలో ఉండి దిగిపోయే అటువంటి వారి మాటలు పట్టుకుని అధికారులు కూడా అడ్డగోలుగా ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో సమాధానం చెప్పక తప్పదు అన్నారు. మరల ఇలాంటి కార్యక్రమాలు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. మీకు రేగా కాంతారావు ఫ్లెక్సీలు చూస్తే ఎందుకు అంత భయం తో వెన్నులో వణుకు పుడుతుందా అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వట్టం రాంబాబు, ఎస్.కె మోలానా, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అశ్వాపురం మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మండలంలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను



పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకొని పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ వెంకటేశ్వరావు, డి ఈ శ్రీనివాసరావు, ఏ ఈ సక్రూ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు , తుక్కాని మధుసూదన్ రెడ్డి , బూరెడ్డి వెంకటరెడ్డి , మట్టా వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం...

**- ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మాతృభాషా దినోత్సవం**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాల్వంచ డిగ్రీ కళాశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ... మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను గౌరవించి పరిరక్షి ంచుకోవాలని సూచించారు. హిందీ విభాగాధిపతి డాక్టర్ టి. అరుణకుమారి మాట్లాడుతూ... మాతృభాష మన తొలి గురువు అని, భాష ద్వారా మన సంస్క ృతి తరతరాలకు చేరుతుందని తెలిపారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ శెట్టి స్వరూపారాణి మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్య సంపద అపారమని, విద్యార్థులు తమ భాషపై గర్వించాలి అని సూచించారు. ఇంగ్లీష్ విభాగాధిపతి లీల సౌమ్య మాట్లాడుతూ... మాతృభాష బలమైన పునాది కాగా, ఇతర భాషలు ప్రపంచంతో అనుసంధానమయ్యే వేదికలని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల బీకాం విద్యార్థిని లేఖ స్పానిష్ భాషలో మాట్లాడి అందరినీ ఆకట్టుకుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతి ఇంగ్లీష్లో నీతి కథలను వినిపించి ప్రశంసలు అందుకుంది. అదేవిధంగా విద్యార్థులు తమ తమ మాతృభాషలలో, ముఖ్యంగా లంబాడి మరియు కోయ భాషలలో మాట్లాడి భాషల వైవిధ్యాన్ని చాటిచెప్పారు. విద్యార్థులు కవితా పఠనం, ప్రసంగాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో కళాశాల వేసి ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ కొండలరావు డి రమేష్ విజయ ప్రసాద్ డాక్టర్ వేముల కామేశ్వరరావు పొట్ల పువ్వు శ్రీనివాసరావు పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి కరిమ విమల ఈ శ్రీను భాను ప్రవీణ్ బాబ్జి ఖాన్ తేజస్విని హారిక రాజ్ కుమార్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్పొరేటర్కు ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఎంప్లాయిస్ సన్మానం...

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 47 డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు ని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఎంప్లాయిస్ అసోసియేషన్, దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం వెంకటరత్నం, జనరల్ సెక్రటరీ దండోరా శ్రీను, మధు, కొత్తపల్లి వంశీ, వానపాకుల రాంబాబు, సురేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి: జె సీతారామయ్య

**ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)జిల్లా ప్రధానకార్యదర్శి జే. సీతారామయ్య, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ఇఫ్టు కార్యాలయంలో జరిగిన యూనియన్ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 3నెలల నుండి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు అధ్యక్షతన



జరిగిన ఈసమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్ నాయకులు రామండ్ల మోహన్ రావు, చింతల భాగ్యమ్మ, అజ్మీర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్‌లను సన్మానించిన కార్మికులు..

**- వినతి పత్రం అందజేసిన టీయుసిఐ ప్రతినిధి బృందం**

**ఇల్లందు అర్బన్ , ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

మున్సిపల్ నూతనంగా ఎన్నికైన చైర్మన్, దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండ్యాల రాజును, మున్సిపల్ కార్మికులు, ఈరోజు మున్సిపాలిటీ ఆవరణలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టియుసిఐ జిల్లా ఏరియా కార్యదర్శులు, షేక్ యాకుబ్ షావలి మల్లెల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వేముల గురునాథం కార్మికులతో చైర్మన్ వైస్ చైర్మన్ లకువినతి పత్రం అందించారు. అనంతరం వారు చైర్మన్ కు వివరిస్తూ మున్సిపల్ కార్మికుల పిఆర్సి పిఎఫ్ ఏరియర్స్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, ఇల్లందు ఎమ్మెల్యే జిల్లా మంత్రుల ద్వారా ప్రభుత్వం నుండి మున్సిపాలిటీకి స్పెషల్ బడ్జెట్ కార్మికుల బకాయిలు చెల్లించే విధంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారితో పని రాజీ లేకుండా పని చేయించి, పట్టణ ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని మంచి చేస్తే మాయూనియన్ మీకు తోడుగా



ఉంటుందన్నారు. గత పాలకవర్గం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మోడల్ మార్కెటింగ్, చిన్న చిన్న పనుల ద్వారా ఆగింది తక్షణమే ఆ పనులు పూర్తి చేయించి కిరాయిలకిచ్చి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కే వీరన్న, ఎండి ఫయాజ్ దుర్గ మహేష్ సదా కుమార్ భారతి రాజమ్మ రాజు, ఉమా సంధ్యా ఎలా భాయ్ బాలాజీ నందు సంజీవ్ తోటి కార్మికులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్‌నీ ఆదర్శంగా తీసుకోవాలి

**- పోకలగూడెంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బంజారా నాయకులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోకలగూడెం గ్రామంలో



శనివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో భోగ్ బండరో కార్యక్రమానికి బంజారా లు ఘనంగా నిర్వహించారు. మొదటిగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఎడ్ల బండి పై పెట్టి గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భోగ్ బండరో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గుగులోత్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బోజ్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... శ్రీ శ్రీ సంత సేవలాల్ మహారాజని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ జి రవిబాబు, వెంకట తండా సర్పంచ్ మాలోత్ పద్మ ,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మోహన్ నాయక్ గ్రామ నాయకులు భద్రు నాయక్, చందర్ నాయక్, గ్రామంలోని గిరిజనులు పాల్గొన్నారు.



# డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన సిఈ

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

పాల్వంచలో కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (621/14) డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కూరపాటి రమేష్, రీజినల్ ప్రెసిడెంట్ వరికూటి శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ బండి నాగయ్య, ఎకౌంట్స్ ఆఫీసర్ జార్జి, రజిని ఏఈ, రామ్మోహన్ రావు, తల్లా రవి, సింగిశెట్టి శీను ,బాలరాజు కన్నయ్య ,సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా ఫిబ్రవరి 27న హైదరాబాదులో బహిరంగ సభను జయప్రదం చేయండి

**- పోస్టర్ ఆవిష్కరణ**

**ఇల్లందు అర్బన్ , ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు నిండిన సందర్భంగా ఫిబ్రవరి 27న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన గోడపత్రికలను శనివారం స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి జే. సీతారామయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు, స్థానిక రాజులు కొనసాగించిన నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో భూస్వాలకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించి పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పంచిపెట్టిందని అన్నారు. పార్లమెంటరీ పంథాకు, రివిజజానికి వ్యతిరేకంగా1969ఏప్రిల్ 22న మార్క్సిస్టు మహోపద్యాయులు కామ్రేడ్ లెనిన్ జన్మదినం రోజున సిపిఐఎంఎల్ ఆర్భించిందని అన్నారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష ్యం కోసం పనిచేస్తుందని అన్నారు. ఫిబ్రవరి 27న హైదరాబాదులో నిర్వహించే సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్, మండల వెంకన్న, దారావత్ బద్రు, టియుయం చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ కాఫీలు పంపిణి చేసిన - ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీని పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రాబోయే రోజుల్లో వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు టేకులపల్లి మండల అధ్యక్షులు దేవా నాయక్ స్థానిక సర్పంచ్ ఫుల్ బంతి ఈది గణేష్ ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అంజనాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**.తల్లాడ/ ఫిబ్రవరి/21 ప్రభత వార్త**

తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాలవెల్లి మురళి కుమారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు నూతన నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి ప్రజలందరూ తరపున ధన్యవాదాలు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టి. కర్ణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ, అంజనాపురం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



దగ్గుల రఘుపతి రెడ్డి,జక్కంపూడి కిషోర్, గణేష్ ల రవి, రాయల రాము, మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్, సర్పంచులు నల్లగొర్ల రాధా కృష్ణయ్య, కటిక కిరణ్ కుమార్, భూక్యా కాళోజీ, దేవరపల్లి శ్రీనివాసరావు, మర్కకట్ల బాబు, తాళ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ విద్యాలయంలోఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు..

**తల్లాడ ఫిబ్రవరి 21 ప్రభతవార్త**

పదో తరగతి పరీక్షల పట్ల విద్యార్థులు భయాందోళన చెందొద్దని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. శనివారం తల్లాడ స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్టుని అర్థం చేసుకొని చదవాలని అన్నారు. గైడులను, మెటీరియల్ను ఆధారపడకుండా టెస్ట్ బుక్ చదివి ప్రశ్నలకు సొంతంగా సమాధానం రాసేలా తయారై ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్తు కల కంటూనే ఉంటారని, ప్రయత్నించకుండా ఎవరు కూడా ఆ లక్ష్యం చేరలేదని ఆయన అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తన లక్ష్యాన్ని ముందు పెట్టుకొని




కఠిన అధ్యానంతో కష్టపడి చదివితే విజయం సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులు కష్టపడి చదివిపిస్తున్నారనే నిజాని మర్చిపోకుండా వారి యొక్క కష్టానికి ప్రతిఫలంగా, కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి వారికి తోడుగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్తల్లాడ స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్క్స్ తో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగే ఫీ రియంబర్స్మెంట్ రిసల్ట్ ను శనివారం విడుదల చేశారు. పాఠశాల కరస్పాండెంట్ తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్కు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నారు. అలాగే డైరెక్టర్ మేరీ సోఫియా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతుల్లో మొదటి ర్యాంకు సాధిస్తున్న విద్యార్థులకు వి రియంబర్స్మెంట్ మేనేజ్మెంట్ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తరగదుల్లో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మోమండోలు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ఫీ రియంబర్స్మెంట్ పొందిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం చిల్డ్రన్స్ డే సందర్భంగా కట్టిన ఫీజులో 50 తిరిగి ఇస్తున్నట్లు మేనేజ్మెంట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టికే ప్రసన్నన్, డైరెక్టర్ మరీ సోఫియా, యాకూబ్, మోహన్, రవి, రాము, రమేష్, మనీషా, అరుణ, సమత, జాన్సీ, రమ్య, లావణ్య, జర్నలిస్ట్ కృష్ణర్జున్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాగు నీటికి ఎద్దడి రాకుండా దృష్టి సారించండి

**తల్లాడ ఫిబ్రవరి 21 ప్రభతవార్త**

గ్రామీణ పారిశుద్ధం, తాగునీరు సరఫరా, ఉపాధి హామీ పథకం పనులు పూర్తి, కూలీల సంఖ్య పెంపు, ఇంటి పన్ను వసూలు తదితర అంశాలపై మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ నందు గౌరవ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బంది కి అవగాహన సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ శ్రీధర్ రాజు



మండల పరిషత్ అభివృద్ధి అధికారి తల్లాడ, టి కరుణాకర్ రెడ్డి తాశీల్దార్ తల్లాడ,ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, మిషన్ భగీరథ పథకం ఏఈలు



సింధు, వీరబాబు,ఏపీఓ, జేఈ, ఏపియం లు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

## కొత్త లింగాలలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రా మంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ జశనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు.ప్రాథమికోన్నత





పాఠశాల, భవిత కేంద్రం, అంగన్వాడీ కేంద్రం ను తనిఖీ చేశారు.పాఠశాలలో ఈసీఆర్ అమలు తీరు తెన్నులను,భవిత కేంద్రం లో కొనసాగుతున్న పనుల ప్రక్రియను పర్యవేక్షించారు.సిబ్బందికి



పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ. రవీందర్, ఎంఈఓ జి.వెంకట్, ఎంపీవో శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, సిఆర్పి రమేష్, భవిత కేంద్రం కోఆర్డినేట ర్ తదితరులు పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన బర్తీ చేసేందుకు దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ గోపి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కళాశాల కమీషనర్ ఆదేశాల మేరకు 2025 26 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ పోస్టు 1 కోసం అతిథి అధ్యాపకుల నియామకం కోసం ఈనెల 25 బుధవారం ఉదయం 10గంటలకు కొత్తగూడెం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ ప్రాంగణంలో ఇంటర్వ్యూ జరుగుతుందని అన్నారు. కావున 23 తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు పూర్తి బయోడేటాతో పాటు జత చేసిన సర్టిఫికెట్స్, అప్లికేషన్ను సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ జెవిఆర్ డిగ్రీ కళాశాల కళాశాల నందు సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పరారీలో ఉన్న మోటార్ల దొంగ అరెస్ట్,



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 21(ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో గత ఆరు నెలలుగా జరుగుతున్న మోటారు దొంగతనాలు చేస్తున్న ముఠాను ఎస్సై కూచిపూడి జగదీష్ పట్టుకొని చేయిస్తున్నారు. దొంగతనాలు చేస్తున్న ముఠాలో ఇద్దరిని ఫిబ్రవరి 3న అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తి గుగులోత్ నవీన్, తండ్రి వీరన్న ను శనివారం బచ్చోడు తండాలో తన ఇంట్లో ఉండగా చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేసి, అతను దొంగిలించిన 4 కరెంట్ మోటార్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచామని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో శనివారం హుండీలను లెక్కించారు.ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకు రాలు రెంటాల సమత పర్యవేక్షణలో కార్య నిర్వహణ అధికారి వేణుగోపాలచార్యులు సమక్షంలో హుండీలను లెక్కించారు. రూ:36,903 వచ్చినట్టు తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ,జూనియర్ అసిస్టెంట్ బి.వర ప్రసాద్,సిబ్బంది, భక్తులు తోటకూరి శ్రీనివాసరావుగారు, తోటకూరి కిరణ్ బాబు,గ్రామ పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.

## వేసవికి ముందే అడుగంటిన మద్దులపల్లి పుష్యవాగు

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త :**



వేసవి ఇంకా ప్రారంభం కాకముందే కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలోని లోని పుష్య వాగు పూర్తిగా అడుగంటి పోయింది. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసినప్పటికీ, భూగర్భ జలాలు పడిపోవడంతో వాగులో చుక్కనీరు కనిపించకుండా బోసిపోతోంది. ఫిబ్రవరిలోనే పరిస్థితి ఇలా ఉంటే, మున్ముందు సాగు, తాగునీటి అవసరాలు ఎలా తీరుతాయోనని రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మునుపెన్నడూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడలేదని స్థానికులు శనివారం పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమికి హద్దులు పాతిన అధికారులు

**ఆ భూమి తమదే నంటూ అడ్డుకున్న స్థానికులు**

**తమకు గతంలో పట్టాదారు పాస్ బుక్ ఉందని వెల్లడి**

**తమ నుంచి భూమి లాక్కుంటే ఆత్మహత్యే శరణ్యమని పెట్రోల్ బాటిళ్లతో ఆందోళన చేపట్టిన కుటుంబసభ్యులు**

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన**

కూసుమంచి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలకేంద్రంలోని సర్వే నంబర్ 228లో 1ఎకరం 5గుంటల ప్రభుత్వ భూమికి అధికారులు శనివారం ఓ వైపు హద్దురాళ్లు పాతారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులైన







కొండ శేషమ్మ కుటుంబ సభ్యులు హుటాహుటిన అధికారుల వద్దకు వచ్చి తమతాతల కాలంనుంచి తామే ఈ భూమిసాగు చేసుకుంటున్నామని, తమను ఈ భూమినుంచి ఖాళీ చేయించే కుట్రలు జరిపితే కుటుంబ సభ్యులం అంతా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. దీంతో రెవెన్యూ అధికారులు ఆర్ఐలు రాము, జ్యోతి, సర్వేయర్ వెంకట్, జీపీవో ఉపేందర్ ఇతర సిబ్బంది బాధితులతో ప్రస్తుతం వరిసాగు చేస్తున్నందున పంటపొలానికి ఏమీ హాని చేయమని, రోడ్డు వైపు మాత్రమే హద్దురాళ్లు వేస్తున్నామని నచ్చజెప్పగా వినకపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి ప్రస్తుతం సాగవుతున్న పంట కోతకొచ్చిన తరువాతే అవతల హద్దులు గుర్తించి రాళ్ల పాతుతామని ఒప్పించారు. అందుకు బాధ్యులైన శేషమ్మ కుటంబసభ్యులు గతంలో తమతాత రెవెన్యూలో షేక్ సింద్ (వీఆర్ఏ) సేవలు అందించిన కారణంగా తమకు ప్రభుత్వంనుంచి ఈ భూమి పట్టాపాస్ బుక్ అయిందని, ఈ భూమితమకే చెందుతుందని తెలిపగా అధికారులు మాత్రం పాస్ బుక్ అయినమాట వాస్తవమే..కానీ ఆన్ లైన్ లో రావడంలేదని వారించారు. అయితే తాము మంత్రి పొంగులేటిని, జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించుకునే వరకు అవకాశం ఇవ్వాలని వేడుకోగా అధికారులు అందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రాజెక్ట్ మత్స్య కార్మికుల సమస్యను పరిష్కరించాలి

వైరా టౌన్ ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)

వైరా చెరువులో చేపల వేట పై ఆధారపడి జీవించే మత్స్య కార్మికులపై ప్రభుత్వ అధికారులు చేపల వేట నిషేధం చేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్న తరుణంలో వైరా ప్రాజెక్ట్ మత్స్యకారులందరూ బొర్రా రాజశేఖర్ ని కలిసి చేపల వేట నిషేధంపై మత్స్యశాఖ జిల్లా ఏడి తో మాట్లాడాలని విన్నవించడం జరిగింది. దానికి బొర్రా రాజాశేఖర్ ఖమ్మం జిల్లా ఎడి తో ఫోన్లో మాట్లాడుతూ సుమారు1000 కుటుంబాలు చెరువు పై చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. మీరు అర్ధాంతరంగా చేపలు వేట నిషేధం చేస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. మీరు ఏదైనా చేపల వేట నిషేధం



చేయదలిస్తే జూన్ జూలై రెండు నెలల్లో మాత్రమే నిషేధించండి. ఎందుకంటే ఆ రెండు నెలల్లోనే చేప పిల్లల ఉత్పత్తి జరిగిద్ది కాబట్టి ఆ రెండు నెలల్లో నిషేధం చేస్తే బాగుంటుంది. ఇప్పుడు వేట కొనసాగించకపోతే వారి జీవనోపాధికి ఇబ్బంది కలిగి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి వేట కొనసాగించాలని కోరడం జరిగింది దానికి ఆయన గారు అంగీకరిస్తూ చేపల వేట కొనసాగించుకోవచ్చని స్పష్టమైన హామీ ఇచ్చారు. చేపల సొసైటీ ద్వారా చెల్లించాల్సిన శిస్తు డబ్బులు త్వరగా చెల్లించాలని కోరడం జరిగింది. దానికి బొర్రా రాజశేఖర్ స్పందిస్తూ ఆ యొక్క శిస్తు డబ్బులు కమిటీ ద్వారా కట్టించే బాధ్యత తీసుకుంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. చేపల వేట కొనసాగించడానికి మత్స్య శాఖ అధికారి స్పష్టమైన హామీ ఇవ్వడంతో మత్స్యకారుల్లో ఆనందోత్సవాలు వెళ్ళు విరిసాయి. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు, తిరుమల రావు, నాగుల్ మీరా, ఖాదర్, గౌసుద్దీన్ అక్బర్, రమేష్, రాజావలి మదర్ హుసేన్, ఇమామ్, బడ్డీ కొట్టు సైదులు తదితర మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..

వైరా టౌన్ ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహ రావు అధ్యక్షతన పాఠశాల విరామ సమయంలో ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు ని పాఠశాల తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌన్సిలర్ పణితి సైదులు మాట్లాడుతూ, కుటుంబ నేపథ్యం, ఆర్థిక పరిస్థితులు అన్నింటిని అధిగమించి పిల్లలు క్రమశిక్షణతో చక్కగా చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలతో నాకు చాలా అవినాభావ సంబంధం ఉన్నదని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల పెరుగుదలకు నా వంతు కృషి చేస్తానని, ముఖ్యంగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా మా వార్డు ప్రజలందరితో ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పణితి సైదులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు, ఎపిపిసి ఛైర్మన్ ఆది. రజని, ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ, , అంగన్వాడి ఫాతిమా, కృష్ణ వేణి, విద్యార్థుల తల్లిదండ్రులు లీలమ్మ, ఎండిఎం ఫాతిమా విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన అలవర్చుకోవాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పి ఎస్ ఎం ఫణి శ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేదికలో శనివారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వానా కాలం 20252026 లో వివిధ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, సహజ వ్యవసాయం, వివిధ కషాయాల తయారీని వివరించారు. సహజ వ్యవసా యంతో నేలల సంరక్షణ, మట్టి నమూనా ల సేకరణ, సాయిల్ హెల్త్ కార్డుల పై కూ డా వారు అవగాహన కల్పించి చైతన్యప రిచారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దీపక్, రైతులు బుచ్చయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ప్రభాకర్



రావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వర్షిణి, హర్షిణి ప్రతీరూపాలు. .!నేడు కవలల దినోత్సవం

..నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



భైరవుని పల్లి గ్రామానికి చెందిన గోపి ఉపేందర్నాగలక్ష్మి దంపతులకు వర్షిణీ హర్షిణీ కవల పిల్లలు ఉన్నారు. వీరి వయుస్సు 13 సంవత్సరాలు. వీరు ఒకరికి ఒకరు ప్రతిరూపంగా కనిపిస్తారు. ఒకరిని వదిలి ఇంకోకరు ఉండలేరు, అభిప్రాయాలు, ఇష్టాలు, అభిరుచులు అన్నీ ఒకే తీరుగా ఉంటాయి. ఒకరంటే ఒకరు ఆవాజ్యమైన ప్రేమ కనపరిచే వీరిద్దరు చదువులో కూడ పోటీ పడి చదువుతారు. అలాగే, వీరి ఇరువురు చదువుకునేందుకు నేలకొండపల్లిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లోనే సీటు సాధించారు. ప్రస్తుతం ఈ ఇరువురు కవలలు ఏడో తరగతి చదువుతున్నారు. ప్రతీ ఏటా తల్లిదండ్రులు ఫ్రిబవరి 22 కవలల దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సత్యనారాయణ ను కలిసిన బొందయ్య

బొందనేలకొండపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మానుకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణను శనివారం మానుకొండూరు లోనీ ఇంటి వద్ద జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జిల్లాలో జరిగిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో కొత్తపల్లి కు పురస్కారం




కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సంద ర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహా సభలలో కామేపల్లి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీ సర్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు కళారత్న పొట్లూరి హరి కృష్ణ ప్రముఖ బాలసాహితీ వేత్త నారంశెట్టి ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా శనివారం సత్కారం అందుకోవడం జరి గింది. ప్రారంభ సభా కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా భారత మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరయ్యారు. మాతృ భాషలో విద్యా బోధన కనీసం ఆరవ తరగతి వరకూ ఖచ్చితంగా అమలు చేయాలని... అదీ ప్రతీ తెలుగు లోగిలినుండే ఆరంభం కా వాలని వెంకయ్య నాయుడు సూచించా రు. దాదాపు 400 మంది ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ మాతృ భాషా పురస్కారాలు అందుకోవడం జరిగింది.

# ఐఐటీ జేఈఈలో చీమలపాడు ఏకలవ్య పాఠశాల విద్యార్థి ప్రతిభ

- ఐఐటి జెఈఈలో 85.57 మార్కులు సాధించిన భూక్యా గణేష్
- హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయ బృందం



**ఇల్లందు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పేదరికంలో ఉన్నా పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించాడు చీమలపాడు ఈఎంఆర్ఎస్ పాఠశాల విద్యార్థి. ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ఈఎంఆర్ఎస్ (ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్) చీమలపాడు విద్యార్థి భూక్యా గణేష్, ప్రతిష్టాత్మకమైన ఐఐటీ జేఈఈ ఫలితాల్లో 85.57 మార్కులు సాధించి క్వాలిఫై అవ్వడం ద్వారా పాఠశాల కీర్తిని దశదిశలా చాటాడు.

**- పాఠశాలకు గర్వకారణం: ప్రిన్సిపాల్**

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గణేష్ సాధించిన విజయం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని కొనియాడారు. "తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను హాస్టళ్లలో ఉంచి చదివిస్తున్నారు. వారి కష్టానికి తగ్గట్టుగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. గణేష్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం," అని ఆయన పేర్కొన్నారు.

**- ఉపాధ్యాయుల కృషికి దక్కిన ఫలితం**

విద్యార్థి గణేష్ సాధించిన ఈ ఘనతలో పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని ప్రిన్సిపాల్ కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంలో ఈఎంఆర్ఎస్ స్కూల్ సిబ్బంది చూపిస్తున్న నిరంతర కృషికి ఈ ఫలితం అద్దం పడుతోంది.

**- విద్యార్థికి సన్మానం**

జేఈఈలో ప్రతిభ కనబరిచిన భూక్యా గణేష్‌ను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, పాఠశాల తరపున చిరు సత్కారం చేశారు. భవిష్యత్తులో గణేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# గీతాంజలిలో అట్టహాసంగా ముగిసిన స్పోర్ట్స్ డే వేడుకలు

- చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం
- కరస్పాండెంట్ టి వి అప్పారావు

**ఖమ్మం విద్యా విభాగం విభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



ఖమ్మం శ్రీనివాస నగర్ లోని గీతాంజలి పాఠశాలలో స్పోర్ట్స్ డే వేడుకలు అట్టహాసంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభ పాట వాళ్లను కనబరిచారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి వి అప్పారావు మాట్లాడుతూ.. గీతాంజలి పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, మానసిక శారీరక ఉల్లాసానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లేందుకు తమ విద్యాసంస్థ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల్వంచ పట్టణాన్నీ సుందరంగా తీర్చి దిద్దాలి..

- డిప్యూటీ మేయర్ లలిత కుమారికి సన్మానం...



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పాల్వంచ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి సోమయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా గెలిచిన 4 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ గా గెలిచి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా పదవీ స్వీకరించిన సిరిపురపు లలితకుమారికి శాలువా కప్పి పూలదండతో సన్మానం చేసారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి సోమయ్య మాట్లాడుతూ... డిప్యూటీ మేయర్ గా పదవీ స్వీకరించిన సిరిపురపు లలితకుమారికి పాల్వంచకు మినీ కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖాన , ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలు , అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు , విది దీపాలు , రోడ్లు డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా చేయాలని పాల్వంచ పట్టణాన్నీ సుందరంగా తీర్చి దిద్దాలని డిప్యూటీ మేయర్ ను మర్యాద పూర్వకంగా కోరినారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తపల్లి సోమయ్య , దాసరి యాకయ్య , నందిగామ జయరాజు, కటుకూరి శేఖర్ , కొత్తపల్లి రవికుమార్, నారపోగు నాగరాజు, కటుకూరి కోటేశ్వరరావు, మేషపోగు జీవన్ కుమార్, తదితరులు తరులు ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనార్టీలకు స్వయం ఉపాధి పథకాలు

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి కల్పించేందుకు రెండు ప్రత్యేక పథకాల కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఎలక్ట్రిక్ స్కూటర్లు, తుర్క కాషా ముస్లిం లకు టూల్ కిట్లు, జనరేటర్ ల కోసం మార్చి 1లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఫీజుల దందా

- ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇచ్చేది
- డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు పనిచేయవంటూ బెదిరింపులు
- 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు
- ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు
- వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని నిర్భయంగా పరీక్ష రాయండి
- హాల్ టికెట్లపై ఎవరు సంతకాలు అవసరం లేదు
- ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు భరోసా



**ఖమ్మం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఫీజుల దోపిడీ మరింత పెరిగిపోతుంది. హాల్ టికెట్లను ఆయుధంగా మలుచుకుని అందిన కాడికి దోచుకొని జేబులు నింపుకుంటున్నాయి కొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాల నిర్వాహకులు. హాల్ టికెట్లు కావాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న వేళ ఖమ్మం జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఫీజుల పేరుతో యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడి విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తోంది. ఇది కేవలం పరిపాలనా సమస్య మాత్రమే కాకుండా విద్య హక్కుపై నేరుగా దాడిగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనేక మంది విద్యార్థులు ఇంకా కొంత ఫీజు బాకీ ఉందని చెప్పి హాల్‌టికెట్లు ఇవ్వబోమంటూ యాజమాన్యాలు బెదిరింపులకు దిగుతున్నాయి. "ఫీజు పూర్తిగా చెల్లించకపోతే పరీక్ష రాయనివ్వం","హాల్‌టికెట్ ఇవ్వకుండా చూస్తాం" అంటూ విద్యార్థులనే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. పరీక్షలకు కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

**- విద్యార్థుల భవితపై దెబ్బ:**

ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపు. ఈ దశలో హాల్‌టికెట్లను అడ్డుపెట్టుకుని ఒత్తిడి తెచ్చే చర్యలు విద్యార్థుల మనోస్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. కొందరు విద్యార్థులు రాత్రిళ్లు నిద్రలేకుండా ఆలోచనల్లో మునిగిపోతుండగా, మరికొందరు పరీక్షలపై దృష్టి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఇది వారి ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

**- నిబంధనలకు విరుద్ధమా?**

నిబంధనల ప్రకారం, విద్యార్థి పరీక్ష ఫీజు ప్రభుత్వానికి చెల్లించి ఉంటే హాల్‌టికెట్ ఇవ్వకుండా నిలిపివేయడానికి కళాశాల యాజమాన్యాలకు హక్కు లేదని విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. కళాశాల ఫీజులు, ఇతర బాకీలు కళాశాల,విద్యార్థి మధ్య అంశమేగానీ, పరీక్ష రాసే హక్కును హరించే సాధనం కాదని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, ఈ నిబంధనలను పక్కనపెట్టి యాజమాన్యాలు స్వేచ్ఛాచారంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

**- తల్లిదండ్రులకు మానసిక ఆందోళన:**

తల్లిదండ్రుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కొందరు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఫీజు ఆలస్యమవుతుండగా, ఈ లోపు కళాశాలల నుంచి వస్తున్న బెదిరింపులు వారిని మానసికంగా కుంగదీస్తున్నాయి. "పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందేమో" అన్న భయం వారిని అప్పులు చేయించుకునే స్థితికి నెట్టేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వ నియంత్రణ లోపాన్ని మరోసారి బహిర్గతం చేస్తోంది. ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతాయని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షల వేళ హాల్‌టికెట్లను ఆయుధంగా మార్చుకుని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే చర్యలు విద్యా వ్యవస్థకే మచ్చ తెస్తున్నాయి. విద్య అనేది వ్యాపారం కాదు, భవిష్యత్తును నిర్మించే సాధనం అన్న సత్యాన్ని యాజమాన్యాలు గుర్తించాల్సిన సమయం ఇది. లేకపోతే, ఈ నిర్లక్ష్యం ఒక తరం విద్యార్థుల జీవితాలపై దీర్ఘకాల ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదు.

**- వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని నిర్భయంగా పరీక్ష రాయండి**

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు**

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటం మంచిది కాదని అటువంటి ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు "ప్రభాతవార్త ప్రతినిధి" కి వివరణ ఇచ్చారు. ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులు వారి తల్లిదండ్రులు వెంటనే ఇంటర్నెట్ సౌకర్యంతో వెబ్ సైట్ లో తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని నిర్భయంగా పరీక్ష రాయవచ్చుని, హాల్ టికెట్ పై ప్రిన్సిపల్ ఇతరుల సంతకాలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫీజులకు హాల్ టికెట్ కు ఎటువంటి సంబంధం లేదని, డౌన్లోడ్ చేసుకున్న జిరాక్స్ కాపీ అదే హాల్ టికెట్ గా పరిగణించడం జరుగుతుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ సదుపాయం కల్పించిందని తెలిపారు. పరీక్ష రాసే కేంద్రాన్ని ఒకరోజు ముందుగానే చూసి మరుసటి రోజు గంట ముందే పరీక్ష సెంటర్ కు చేరుకునే విధంగా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా పరీక్షలు విజయవంతంగా రాయాలని ఆయన ఆకాంక్షించారు.